

మీ సేవ వద్ద గృహలక్ష్మి జాతర

నవతెలంగాణ- కొల్చారం

మీ సేవ కేంద్రాల వద్ద గృహలక్ష్మి జాతర జోరుగా సాగుతోంది. అర్జీపత్రాల కోసం పేదలు అయోమయానికి గురవుతున్నారు. బుధవారం మండలంలోని రంగంపేటలో మీసేవ కేంద్రం వద్ద పేద ప్రజలు దరఖాస్తు పత్రాల కోసం బారులు తీరారు. దరఖాస్తు గడువు నేటితో ముగుస్తున్న నేపథ్యంలో ప్రజలు అయోమయంలో పడ్డారు. ఇటీవల ప్రభుత్వం గృహలక్ష్మి పథకానికి అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ప్రకటించిన నేపథ్యంలో ఒక్కసారిగా ప్రజలు మీ సేవ కేంద్రాల వద్ద బారులు తీరారు. దరఖాస్తు గడువును పెంచాలని ప్రతిపక్షాలు, ప్రజలు డిమాండ్ చేస్తున్న విషయాన్ని గమనించిన రోడ్లు, భవనాలు, శాసనసభ వ్యవహారాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి స్పందిస్తూ గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ అంటూ.. ఎవరూ ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదని బుధవారం సాయంత్రం ప్రకటన చేయగా, మొదటి దశలో నియోజకవర్గానికి 3వేల ఇళ్ల మంజూరు చేస్తామని ఇవి పూర్తయిన తర్వాత రెండో దశ దరఖాస్తులు స్వీకరిస్తామని స్పష్టం చేశారు. దీంతో ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల్ని ప్రతిఘటిద్దాం

- సంగారెడ్డి ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు









నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించేందుకు కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా పోరాడాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పిలుపు నిచ్చారు. కార్మిక, ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు బుధవారం సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో కార్మికులు, ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిన మోడీ నాలుగు లేబర్ కోడ్‌లను తెచ్చి పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్నాడని విమర్శించారు. కార్మిక వర్గానికి గొడ్డలిపెట్టులా మారిన లేబర్‌కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాల కోడ్‌తో కనీస వేతాలు నిర్ణయించే విధానానికి మంగళం పాడారని, పారిశ్రాక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాశారని, సామాజిక భద్రతా కోడ్, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యం-పని పరిస్థితుల కోడ్‌లతో పీఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ పాలనలో సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో వంద శాతం వాటాలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నాడన్నారు. మరో పక్క పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసరాల ధరల్ని పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నాడని విమర్శించారు. కార్మిక, ప్రజా వ్యతిరేక వి ధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతున్న మోడీని గద్దెదించేందుకు కార్మిక వర్గం కృషి చేయాలన్నారు. మతం, కులం, భాష, ప్రాంతం పేరిట భావోద్వేశాలను రెచ్చగొట్టి మళ్లీ అధికారంలోకి రావాలని బీజేపీ చూస్తుందన్నారు. దేశ స్వాహలంబనకే ముప్పు వాటిల్లే విధంగా పరిపాలన చేస్తున్న బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా సమరశీలంగా పోరాడాలన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకునేందుకు కార్మిక, ఉద్యోగ సంఘాలు ఐక్యంగా పోరాటాలకు పిలుపు నిచ్చాయన్నారు. ఈ నెల 9, 10న జరిగే మహాధర్నాల్లో వేలాదిగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసూఫ్, సీఐటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.మల్లేశం, జి.సాయిలు, ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి ప్రసాద్, కార్మిక సంఘాల నాయకులు నర్సింహ్మారెడ్డి, ఎం.యాదగిరి, పాండురంగారెడ్డి, ప్రవీణ్, మహిపాల్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, సురేష్, శివశంకర్, బాబురావు, ప్రసన్నరావు, కొండల్‌రెడ్డి, రమేష్, తిరుపతి, శాంతి, రాజిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగభూషణం, వెంకట్‌రెడ్డి, శ్రీధర్, దయానంద్ పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ - మెదక్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘతించాలని, క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకునేందుకు కార్మికులు, ఉద్యోగులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ పిలుపునిచ్చారు. కార్మిక, ఉద్యోగ సంఘాల పిలుపు మేరకు బుధవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిఐటియూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మికులకు ఉద్యోగులకు భద్రత కరువైందన్నారు. ఎన్నో ఏళ్ళు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లు తీసుకురావడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. మోడీ ప్రభుత్వం సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు అమ్మేస్తుందని ఆరోపించారు. డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ వితరణ నిత్యవసర ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారాలు మోపుతుందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్లు, ట్రాన్స్మిషన్, చమురు, సహజవాయువు పైపులైన్లు, బొగ్గు గనులు, టెలికం టవర్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు, ఎఫ్సీఐ గోడౌన్లు, క్రీడా మైదానాలతో సహా అన్నింటినీ తెగనమ్మడం ప్రధాని మోడీకి అలవాటుగా మారిందన్నారు. హైదరాబాద్ లో కేంద్రకృతమైన బీడీఎల్, బిఈఎల్, బిహెచ్ఇఎల్, హెచ్ఎఎల్, మిధాని లాంటి సంస్థలలో 25 నుంచి 50 శాతం వాటా అమ్మకానికి పెట్టిందని విమర్శించారు. కార్మికులు, మధ్య తరగతిలో అత్యధికులు పాలసీదారులుగా ఉన్న ఎల్ఐసిని అమ్మేందుకు భరితేగించిందని వ్యాఖ్యానించారు. కార్పొరేట్లు ఎగ్గొట్టిన రుణాలతో ప్రభుత్వ రంగ సంస్థలను సైతం నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం పాటుపడుతుందని, పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తుందన్నారు. సామాజిక భద్రత కోడ్, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడులతో పిఎఫ్, ఇ ఎస్ ఐ, వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలిపెట్టి వేస్తుందన్నారు. తిరిగి 12 గంటల పని విధానం అమల్లోకి తెస్తున్న పరిస్థితి వల్ల కార్మిక వర్గంపై పని భారం మోపబడుతుందని తెలిపారు. అన్ని రంగాలలో కాంటాక్ట్ లేబర్ విధానం పెరగడం వల్ల కార్మికులు దోపిడీ గురవుతున్నారన్నారు. 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు బానిసత్వంలోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కీములోని కోటి మంది స్కీమ్ వర్కర్లు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలకు నోచుకోకుండా శ్రమ దోపిడికి గురయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఇండియన్ లేబర్ కాంగ్రెస్ (ఐఎల్సి) కార్మిక సంక్షేమం కోసం గతంలో చేసిన తీర్మానాలన్నీ చిత్తుకాగితాలుగా మోడీ పాలలో మారిపోయాయని వాపోయారు. నిత్య సోదరులు ఇబ్బడి ముంబడిగా పెరుగుతున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26,000 ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం లేదని పేర్కొన్నారు కోట్లాదిమంది కార్మికులకు వర్తించే ఈపిఎస్ పెన్షన్ నెలకు పదివేలు ఇవ్వాలన్న కోరికను పట్టించుకోవడం లేదన్నారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ అన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన కోరికను ఆయా ప్రభుత్వాలు కాతలు చేయడం లేదని విమర్శించారు.

ఉపాధి హామీ పట్టణ ప్రాంతాలకు విస్తరింపజ చేయాలన్న డిమాండ్ ను కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నిరుద్యోగం పెరిగిపోతున్న కనీసం ప్రభుత్వం సంస్థలు శాఖలో సుమారు 17 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడంలేదని కార్మికుల సమస్యలను పరిష్కరించలేని అసమర్థ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని పాదరిస్తుందని విమర్శించారు. రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేస్తూ ఆర్ఎస్ఎస్ మనువాద సిద్ధాంతాలతో దళిత గిరిజన క్రైస్తవ ముస్లిం మైనార్టీలను మహిళలను టార్గెట్ చేస్తూ దాడులు చేస్తున్న పరిస్థితి ప్రజాస్వామ్యం వ్యవస్థకు పెను ప్రమాదంగా మారబోతుందన్నారు. కులం మతం భాష ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టి మళ్ళీ అధికారంలోకి రావాలని బిజెపి ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన గొప్ప ప్రజాస్వామ్య దేశం మనదన్నారు. అలాంటి దేశంలో మత విద్వేషాలు సృష్టించి రాజ్యాధికారం చెలాయిస్తుందన్నారు. కేంద్రం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని, 2019 ఎలక్ట్రికల్ బిల్లు 2022 వాపస్ తీసుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం ఆపాలని నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ రద్దు చేయాలని, కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. బీడీ కార్మికులందరికీ కనీస వేతనాల జీవోను పునరుద్ధరించాలని, గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, పర్మినెంట్ చేయాలనే డిమాండ్లతో ఈ నెల 9, 10 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా ఐఎన్టియుసి, ఎఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్, ఐఎఫ్టియు ఇతర కార్మిక, ఉద్యోగ సంఘాలు ఐక్య పోరాటాలకు దిగాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, జిల్లా అధ్యక్షకార్యదర్శులు మహేందర్ రెడ్డి, బసవరాజు ఉపాధ్యక్షులు బాలామణి, కోశాధికారి కె నర్సమ్మ నాయకులు రాములు, సంగయ్య, స్వామి పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై ఐక్యంగా ఉద్యమిద్దాం

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కామిని గోపాలస్వామి, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి మచ్చ నర్సింలు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్, హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఈదరి మల్లేశం, కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం ముస్తాబాద్ చౌరస్తాలో జరిగినా కార్మిక సంఘాల మహాధర్నా కార్యక్రమం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ అధ్యక్షత నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కామిని గోపాలస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కృష్ణాపురం లక్ష్మణ్, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి మచ్చ నర్సింలు, హెచ్ఎంఎస్ జిల్లా అధ్యక్షులు ఈదరి మల్లేశం మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి తొమ్మిదిన్నర సంవత్సర కాలంలో కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ జాతీయ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా అమ్ముతూ, డిజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ఇతర నిత్యావసర సరుకులు పెంచి ప్రజల నడ్డి విరిచిందన్నారు. దేశ ప్రజానీకం ఎంతో శ్రమించి అభివృద్ధి చేసుకున్న మౌలిక వసతులు సహజ వనరులు కార్పొరేట్ల చేతుల్లో అప్పనంగా అప్పగించి నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ఎన్ఎంపి పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో దారాదత్తం చేసి రైల్, విద్యుత్ స్టేషన్లు ట్రాన్స్మిషన్స్, సహజవాయువు, బొగ్గు గనులు, టెలికాం టవర్లు, విమానాశ్రయాలు, ఓడరేవులు ఎఫ్సిఐ గోదాములు ఇలాంటి ప్రజా ఆస్తిరంతా కార్పొరేట్లకు అమ్మేస్తుందన్నారు. అధికారములోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అందిస్తామని చెప్పి నేడు ఉన్న ఉద్యోగాలు ఊడగొట్టే విధంగా పరిశ్రమలన్నిటిని కూడా మూసివేస్తున్నారని అన్నారు. కార్మిక చట్టాలను రద్దుపరిచి వాటి స్థానాలలో కార్మికులకు నష్టపరిచే విధంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి పని భారం మరింత పెంచిందని 8 గంటల పని విధానాన్ని 12 గంటల వరకు సవరించారని ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని ఇలాంటి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా వారు తెలిపారు. సీపీఎం జిల్లా కార్యదర్శి అందాల మల్లారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య, కోశాధికారి గొడ్డు బర్ల భాస్కర్, ఉపాధ్యక్షురాలు దాసరి కళావతి, జిల్లా సహాయ కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అందే అశోక్, బెక్కంటి సంపత్ బి ఆర్ టి యు నాయకులు మల్లేశం, శోభన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ



- రూ.48 కోట్లతో సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల అగ్రికల్చర్ కళాశాల
- కేసీఆర్ కృషితో సిద్దిపేటలో నలుమూలల వైద్య కళాశాలలు
- ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ మొదటి స్థానం
- రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

కాళేశ్వరం నీళ్లతో దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ ఎదిగిందని రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట రూరల్ మండలాలలోని తోర్నాల గ్రామంలో రూ.48 కోట్లతో తెలంగాణా సాంఘిక సంక్షేమం మహిళా డిగ్రీ కళాశాల (వ్యవసాయ కళాశాల) భవన నిర్మాణానికి జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సైకిలి దొరకని స్థాయి నుండి సైకిలోళ్ల దొరకని స్థాయికి తెలంగాణ వ్యవసాయ ప్రగతి సాధించిందన్నారు. ఈ సంవత్సరం నుంచే వ్యవసాయ డిగ్రీ కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. సిద్దిపేటలో ఇప్పటికే మనుషుల డాక్టర్లు, పశువుల డాక్టర్లు ఇప్పుడు పంటల డాక్టర్లు కూడా సిద్దిపేటలో తయారవుతున్నారని పేర్కొన్నారు. సిద్దిపేట ఎటు చూసిన వైద్య కళాశాలలో ఏర్పాటు చేసుకున్నామని ఇది సీఎం కేసీఆర్ కృషితో సాధ్యమైందని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, టీఎస్ఈడబ్ల్యు ఐడిసి చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, వ్యవసాయ కళాశాల ప్రధాన శాస్త్రవేత్త హెడ్ డా,, ఎస్ ,శ్రీదేవి, వైస్ ఎంపీపీ యాదయ్య సర్పంచ్ ఏల దేవయ్య రైతుబంధు సమితి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ జక్కుల విజయ్, శాస్త్రవేత్తలు ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.



క్రీడా హబ్‌గా సిద్దిపేట

నవ తెలంగాణ - సిద్దిపేట: సిద్దిపేట పట్టణంలో అన్ని రకాల క్రీడలు ఆడుకోవడం కోసం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసుకుంటున్నామని, సిద్దిపేట క్రీడా హబ్‌గా మారిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో బాస్కెట్‌బాల్, బ్యాట్మెంటన్ కోర్టు నిర్మాణానికి మంత్రి బుధవారం శంకుస్థాపన చేసిన చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ, శ్రీధర్, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, డివై ఎస్ ఓ నాగేందర్, వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మహేష్(అప్పు), మల్లికార్జున్, శ్రీనివాస్, సంజీవ్, ప్రవీణ్, అక్బర్ నవాబ్, అశోక్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - సిద్దిపేట: కులవృత్తులు రోజురోజుకు అంతరించి పోతున్నాయని, బీసీల కోసం సీఎం కేసీఆర్ బీసీబంధు ప్రవేశ పెట్టారని ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం బీసీబంధు చెక్కులను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులు, నాయి బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, మగ్గం నేసే కార్మికులకు చేనేత మిత్ర కార్యక్రమం ద్వారా నెలకు రూ.3 వేలు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు పాల్గొన్నారు.



నవ తెలంగాణ - సిద్దిపేట : జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా సిద్దిపేట జిల్లా కరాటే షోటొకన్ స్టైల్ ఆధ్వర్యంలో 37 జాతీయ షోటకన్ కరాటే టోర్నమెంట్ కప్ బ్రౌచర్‌ను మంత్రి హరీశ్‌రావు క్యాంపు ఆఫీస్‌లో బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు భాగ్యరాజ్, సౌత్ ఇండియా చీఫ్ రాపోలు సుదర్శన్, సిద్దిపేట జిల్లా స్పోర్ట్స్ కన్వీనర్ పాల సాయిరాం, చీఫ్ రాచకొండ ఆంజనేయులు, కరాటే మాస్టర్స్ శ్రీనివాస్, బాలరాజ్, పవన్ కళ్యాణ్, ప్రవళిక, సుధాకర్, నరేష్ ,ఏలేశ్, తేజస్విన్, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

కదంతొక్కిన సెకండ్ ఏఎన్ఎంలు



- కలెక్టరేట్ వరకు ర్యాలీ, ధర్నా నిర్వహించిన ఉద్యోగులు

నవతెలంగాణ - మెదక్: తమ హక్కుల సాధన కోసం సెకండ్ ఏఎన్ఎంలు కదం తొక్కారు. ఆరోగ్య శాఖలో పని చేస్తున్న తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మెదక్ పట్టణంలోని పోస్టాఫీసు అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. సెకండ్ ఏఎన్ఎంల ఆందోళనతో రోడ్డుకిరువైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు. అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరి కలెక్టరేట్ వద్దకు చేరుకొని ధర్నా చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ నందం ఆధ్వర్యంలో కొనసాగిన ఆందోళనకు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేందర్, బసవరాజ్, ఉపాధ్యక్షురాలు బలమని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత పదిహేను ఏళ్లుగా పిహెచ్సిలలో పనిచేస్తున్న సెకండ్ ఎఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 2018 జూలై 26న నోటిఫికేషన్ విడుదల చేసిందని, 30 మార్కుల వెయిటేజ్ ఇచ్చి 20 మార్కులకు కుదించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నోటిఫికేషన్ ను రద్దు చేసి ఎలాంటి పరీక్షలు నిర్వహించకుండా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించినా ఎలాంటి పరిష్కారం జరగలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎం ల జిల్లా నాయకులు తస్నీర్, సునీత, విజయ, దుర్గ, యాదమ్మ, నిర్మల, తులసి, సాయమ్మ, నవనీత, హేమలత, రమ్య, విజయలక్ష్మి తదితరులున్నారు.

అందోల్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో అక్రమాలు

- సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా



నవతెలంగాణ -జోగిపేట

అందోల్ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో జరుగు తున్న అరాచకాలపైన, ప్రిన్సిపల్‌పై ఉన్నత అధికా రులు వెంటనే స్పందించి విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. 250 మంది విద్యార్థులున్న మహిళా పాలిటెక్నిక్ కళాశాల అమ్మాయిల హాస్టల్‌లో ప్రిన్సిపాల్ ఈనెల మూడో తారీఖున మద్యం సేవించి, జల్సాలు చేశాడని.. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. ప్రతీ విద్యార్థికి స్కాలర్షిప్ రూ.7వేలు వస్తే.. అందులో నుంచి ఒక్కొక్క విద్యార్థి దగ్గర నుంచి రూ.2000 నుంచి రూ.3000 వరకు మెయింటెనెన్స్ కింద తీసుకోవడం జరుగుతుంద న్నారు. విద్యార్థులకు కుళ్ళిపోయిన కూరగాయలు పెట్టి వాళ్ళ ఆరోగ్యాన్ని నాశనం చేస్తున్నారన్నారు. నాణ్యమైన భోజనం లేదు అని విద్యార్థులు అడిగితే 'మిమ్మల్ని ప్రాక్టికల్‌లో ఫెయిల్ చేస్తాం, మీకు హాల్ టికెట్స్ ఇవ్వం, మీరు ఇలాంటివి అడిగితే టీసీ ఇచ్చి పంపిస్తాం' అని విద్యార్థులను ప్రిన్సిపల్ బెదిరిస్తున్నారన్నారు. కాబట్టి ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి.. ఆ ప్రిన్సిపాల్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ ఉపాధ్యక్షులు సంతోష్, ఎస్ఎఫ్ఐ నాయకులు బబ్లు , రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన పంచాయతీ భవనం ప్రారంభం



నవతెలంగాణ-హత్నూర

మండల కేంద్రమైన హత్నూరలో రూ.75 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డిలు బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హత్నూర గ్రామంలో రూ.2కోట్లతో సీసీరోడ్లు, మురికి కాలువలు పూర్తి చేశామన్నారు. రూ.75 లక్షలతో మంచినీటి సౌకర్యం, రూ.26 లక్షలతో కబ్రిస్తాన్ ప్రహరీ గోడ, గ్రామంలో డివైడర్ గూర్చి రూ.7.50కోట్లు మంజూరు చేయడానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో దోబిగాడ్ నిర్మాణానికి రూ.కోటి, ఎస్సీ కమ్యూనిటీ హాల్ మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ ఎల్లవేళలా కృషి చేస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకువచ్చారన్నారు. అంతేకాకుండా కాళేశ్వరం నీటితో కుంటలను నింపి 25వేల ఎకరాలకు సాగునీరు అందించడం గొప్ప శుభ పరిణామమన్నారు. కాబట్టి మరోమారు సీఎం కేసీఆర్‌ను దీవించి అధికారంలోకి వచ్చే విధంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డు చైర్మెన్ దేవేందర్ రెడ్డి, జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీపీ నర్సింలు, స్థానిక సర్పంచ్ వీరస్వామి గౌడ్, తహసీల్దార్ సంధ్య, ఎంపీడీవో శారదా దేవి, పీఏసీఎస్ చైర్మెన్‌లు దామోదర్ రెడ్డి, దుర్గారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బుచ్చిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'ఐఐటీ హైదరాబాద్' విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఐఐటి హైదరాబాద్‌లో జరుగుతున్న వరుస ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మహత్యల నివారణకు కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఐఐటి హైదరాబాద్ క్యాంపస్‌లో గత సోమవారం ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థిని మమైత నాయక్ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన ఐఐటి హైదరాబాద్‌లో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు జరుగుతున్నా.. ఐఐటి యాజమాన్యం కానీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. 2019 నుండి ఇప్పటివరకు ఏడు మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. బాసర త్రిపుల్ ఐటీలోను విద్యార్థుల వరుస ఆత్మహత్యల ఘటనలు జరుగుతున్నాయన్నారు. ఎందుకు ఆత్మహత్యలు జరుగు తున్నాయో పట్టించుకునే నాథుడే లేడన్నారు. విచారణ తూతూ మంత్రంగా జరిపి చేతులు దులుపేసుకుంటున్నారన్నారు. ఈ ఒక్క సంవత్సరంలోనే దేశంలోని కేంద్రీయ యూనివర్సిటీల్లో 20 మంది విద్యార్థులు ఆత్మహత్యలకు చేసుకున్నార న్నారు. విద్యార్థుల ప్రాణాలు అంటే పాలకులకు లెక్కలేకుండా పోతుందన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరపాలని, వాటి నివారణకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐఐటిహెచ్ విద్యార్థిని మమైత నాయక్ కుటుంబానికి, నారాయణఖేడ్‌కు చెందిన ట్రిబుల్ ఐటీ విద్యార్థి కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీలో అవకతవకలు

నవతెలంగాణ- దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో బర్త్, డెత్ సర్టిఫికెట్ల జారీలో అవకతవకలు చోటుచేసుకున్నాయి. ఎంక్వైరీ ఆఫీసర్ నిర్లక్ష్యం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై మున్సిపల్ ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువైంది. పురపాలిక పరిధిలోని ఓ వార్డుకు చెందిన ఓ మహిళ 2023లో చనిపోయిందని వారి కుటుంబ సభ్యులు డెత్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎలాంటి విచారణ చేపట్టకుండానే సర్టిఫికెట్లు జారీ చేసే విచారణ అధికారి (ఇన్చార్జి శానిటరీ ఇన్ స్పెక్టర్) ఆ నోట్ ఫైల్‌పై తాను విచారణ చేసినట్లు సంతకం చేసి ఉన్నతాధికారికి పంపినట్లు సమాచారం. ఆ మహిళ 2021లో మరణిస్తే 2023 చనిపోయిందని దరఖాస్తు చేసుకున్నట్లు ఓ వ్యక్తి మున్సిపల్ ఉన్నతాధికారికి ఫోన్ ద్వారా వివరించినట్లు తెలిసింది. వెంటనే తేరుకున్న ఉన్నతాధికారి ఆ డెత్ సర్టిఫికెట్‌ను రద్దు చేసినట్లు తెలిసింది. ఈ ఘటన దుబ్బాకలో చర్చనీయంశమైంది. కనీస విచారణ జరపకుండా సర్టిఫికెట్లు ఎలా జారీ చేస్తున్నారని పట్టణవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

గజ్వేల్‌లో బస్టాండ్ నిర్మాణం పనుల పరిశీలన



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో నిర్మాణం జరుగుతున్న ఆర్టీసీ బస్టాండ్ పనులను డిపో మేనేజర్ సురేఖ పరిశీలించారు. బుధవారం బస్టాండ్లో జరుగుతున్న పనులు వేగవంతం చేయాలని ఆమె కోరారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆమె చెప్పారు. బస్టాండ్ నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేస్తే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆమె అన్నారు. గజ్వేల్ పట్టణంలో మెడల్ బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు ఉంటాయని చెప్పారు.

ఘనంగా హీరో మహేష్‌బాబు పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

ప్రముఖ సినీ హీరో మహేష్‌బాబు పుట్టినరోజు వేడుకలను రామచంద్రాపురం పట్టణంలో బుధవారం ఘనంగా జరిపారు. సంగీత థియేటర్‌లో మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా బిజినెస్ మ్యాన్ సినిమాను రీ రిలీజ్ చేయడంతో అభిమానులు భారీగా థియేటర్ వద్ద సందడి చేశారు. అనంతరం సినిమా హాల్‌లో సంబురాలు జరిపి.. కేక్ కట్‌చేసి మహేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

పలువురు అభిమానులు మాట్లాడుతూ.. మహేష్ బాబు ఓ నటుడు మాత్రమే కాదని.. ఎంతోమంది నిరుపేద కుటుంబంలోని చిన్న పిల్లలకు గుండె వైద్యం చేయిస్తూ ఎన్నో సంఘ సేవా కార్యక్రమాలు చేపడుతు న్నారన్నారు. ఎంతోమంది పేద పిల్లలను అదుకొని నిజ జీవితంలో కూడా హీరోగా నిలుస్తున్నందున.. ఆయనంటే తమకు చాలా అభిమానం అన్నారు. ఈ కార్యక్రమంలో హరీష్, వివేక్, మహేష్, శ్రీకాంత్, అశోక్, నాని, సూర్య, గణేష్, ప్రశాంత్, మహేష్ బాబు, గణేష్, శివకుమార్ రాజు, క్రాంతి, శ్రీను, సూర్య, సాయి కిరణ్ , అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో అడిషనల్ కలెక్టర్ సుడిగాలి పర్యటన



నవతెలంగాణ-హత్నూర

మండల పరిధిలోని కోనంపేట్, నస్తీపూర్, లింగాపూర్, మధుర, తెల్లరాళ్లతాండా తదితర గ్రామపంచాయతీలను అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ బుధవారం సందర్శించి పంచాయతీ రికార్డులను పరిశీ లించారు. జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు నాలుగేండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారిని రెగ్యులరైజేషన్ చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో డంపింగ్ యార్డ్, పివిసి నర్సరీ, శానిటిజన్, వివిధ రకాల పనులను పరిశీలించి అభినందించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్, మురికి కాలువల శుభ్రత చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఫారెస్ట్ ఆఫీసర్, ఎంపిఓ సువర్ణ,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి 2
నవతెలంగాణ
గురువారం 10 ఆగస్టు 2023

మాజీ సర్పంచ్ కుమారుడి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండలంలోని సంగెం మాజీ సర్పంచ్ భీమ్లా నాయక్ కుమారుడు లక్ష్మణ్ ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం లక్ష్మణ్ భౌతికకాయాన్ని సందర్శించి నివాళ్లర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యాన్ని అందించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ్ రావు పాటిల్,గ్రామ సర్పంచ్ రవీందర్ పాటిల్,ఉప సర్పంచ్ దోండిబా రావు,సిర్గాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవ రావు,నాయకులు గంగారాం,తదితరులు ఉన్నారు.



సంగారెడ్డి డీఎస్పీని కలిసిన దేశ్ పాండే

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నూతన డీఎస్పీ పి.రమేష్‌కుమార్‌ను ఆయన కార్యాలయంలో బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వర్‌రావు దేశ్ పాండే బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో బీజేపీ సీనియర్ నాయకులు వెంకట నరసింహారెడ్డి, సంగారెడ్డి, కౌన్సిలర్ వాసు, రాకేష్‌గౌడ్ ఉన్నారు.



సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి నాగేష్ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మాజీ ఎమ్మెల్యే టీఎస్‌హెచ్‌డీసీ చైర్మెన్ చింతా ప్రభాకర్ సహకారంతో బాధితుడికి రూ.1,50,000 సీఎం సహాయనిధి మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎం.విట్టల్, బీఆర్ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి.. వారికి అన్ని విధాల సహాయాలు అందిస్తానని టీఎస్ఐడిసి చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఉత్తం గార్డెన్‌లో హుగ్గెల్లి బీఆర్ఎస్ నాయకుడు మధు సోదరి వివాహ వేడుక బుధవారం జరగ్గా.. తన్వీర్ పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవికిరణ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కీజర ఖాన్, బిజీ సందీప్, సమమ్మద్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యంతర భృతి ఇచ్చేలా కార్యాచరణ

నవతెలంగాణ-మునిపల్లి

వేతన సవరణ సంఘాన్ని త్వరలో ఏర్పాటు చేసి మధ్యంతర భృతిని ఇచ్చే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఖంరోద్దీన్ పేర్కొన్నారు. మునిపల్లి మండలంలో టీపీటీఎఫ్ ప్రాథమిక సంఘం సభ్యత్వాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ జిల్లా కౌన్సిలర్ గూడెపు గోవర్ధన్, మండల అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి గోపాల్ మండల నాయకులు గీతా మాలిని అమినోద్దిన్ ముజఫర్ , నవీన్ శరణ్ కుమార్ సంగమణి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కొత్వాల్ లక్ష్మమ్మ వర్ధంతి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

బీజేపీ బొల్లారం మున్సిపాల్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మాతృమూర్తి కొత్వాల్ లక్ష్మమ్మ మూడో వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. లక్ష్మమ్మ మనుమరాలు కొత్వాల్ సురక్ష రెడ్డి చేతుల మీదుగా బొల్లారంలోని వినాయక నగర్‌కు చెందిన 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల్ లక్ష్మీ ఆనంద్ కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం తహసీల్దార్‌గా సరిత



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం నూతన తహసీల్దార్‌గా సరిత బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పనిచేసిన తహసిల్దార్ జయరాం ఎన్నికల నిబంధనల్లో భాగంగా వికారాబాద్ జిల్లా నవాబ్ పేట తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో మేడ్చల్ తహసీల్దార్‌గా పనిచేసిన సరిత ఇక్కడకు వచ్చారు. నూతన తహసిల్దార్‌ను ఉప తహసిల్దార్ విశ్వేశ్వర్, సూపరిండెంట్ రఘునాథ్ రెడ్డి, ఆర్ఐ శ్రీకాంత్ రాథోడ్, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలల పరిధిలోని బొంతపల్లి, గుమ్మడిదల, నల్లవల్లి, కనుకుంట, అన్నారం ప్రకృతి నివాస్, జిన్నారం మండలంలోని సోలక్‌పల్లి, జిన్నారం, గడ్డపోతారం ఎస్ఎస్ 1 అండ్ 2 ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11 కెవి సబ్ స్టేషన్‌లల్లో నేడు(గురువారం) విద్యుత్ సరఫరాలో అంతరాయ కలగనున్నది. ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు 132 కెవి సబ్ స్టేషన్‌లో మెయింటనెన్స్ రిపేర్స్ కారణంగా ఈ అంతరాయం ఉంటుందని గుమ్మడిదల ఏడిఈ శ్రీకాంత్ తెలిపారు. ఆయా గ్రామాల వినియోగారులు, పారిశ్రామికవేతలు సహకరించాలని కోరారు. గుమ్మడిదల, జిన్నారం విద్యుత్ ఏఈలు రవీందర్, రాజులు ఉన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేం దుకు ఆయా శాఖల అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్లు జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొననున్న వీఐపీలు, అధికారులు, మీడియాకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, మొత్తం ఏర్పాట్లను పూర్తిస్థాయి పర్యవేక్షణలో కట్టుదిట్టంగా చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆదేశించారు. గ్రౌండ్‌లో తాగునీరు, పారిశుధ్య నిర్వహణ ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ముఖ్య అతిధి సందేశాన్ని రూపొందించాలని డీపీఆర్‌ఓకు సూచించారు. వేడుకలకు విచ్చేయు ముఖ్య అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందోబస్త్, తదితర ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. వేదికను అందంగా అలంక రించాలని ఉద్యాన శాఖ అధికారులకు, స్టేజి, బారికేడింగ్ ఏర్పాట్లను ఆర్అండ్‌బి అధికారులు చూసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేయాలని విద్యుత్ అధికారులకు తెలిపారు. పాఠశాలల విద్యార్థులతో చక్కటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డీఈఓను ఆదేశించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఏలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా చేయాలని సంబంధిత అధికా రులకు సూచించారు. అదనపు కలెక్టర్ మాధురి మాట్లా డుతూ.. ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్స్‌కు సంబంధించిన స్టాల్స్‌ను, శకటాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఆయా ఏర్పాట్లను సజావుగా చేయాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. కార్య క్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నగేష్, అన్ని శాఖల జిల్లా అదికారులు, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బోడపల్లి, మన్సాన్‌పల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సహకారంతో ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి మంజూరైన రూ.25 లక్షల విలువగల సీసీరోడ్డు పనులను సర్పంచులు బిందు రామకృష్ణ, శమంత రవితో కలిసి జెడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్, మండల రైతుబంధు అధ్యక్షులు పరశురాంగౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశికి నేత ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు చేయిస్తున్నారన్నారు.అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌కి, జెడ్పీటీసీ పైతర మీనాక్షిసాయికుమార్‌కి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు విజయకుమార్, మునిపల్లి సర్పంచ్ రమేష్, మన్సన్‌పల్లి ఉపసర్పంచ్ నరసమ్మ, బీఆర్ఎస్ నాయకులు రామకృష్ణ, తుడుం సుభాష్, పార్టీ గ్రామాధ్యక్షులు బసవరాజ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ







నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని ఎంపీపీ కార్యాలయంలో సీఎస్ఓ జయదేవ్ ఆధ్వర్యంలో గృహలక్ష్మి దరఖాస్తులను బుధవారం స్వీకరించారు. నేడు(గురువారం) కూడా ఈ దరఖాస్తులను స్వీకరిస్తామని వారు తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్‌కార్డ్, బ్యాంకు పాస్‌బుక్‌లతో దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. కుల, ఆదాయ సర్టిఫికేట్, ఇంటి పట్టా ఉన్నట్టు సెల్ఫ్ డెకరేషన్‌ను కూడా అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : అర్హులైన వారు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండలానికి సంబంధించి 402 మంది గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకున్నారన్నారు. సొంత స్థలం ఉండి ఇల్లు కట్టుకోవాలనుకునే వారు.. రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, కుల, ఆదాయ పత్రాలతో న్యాల్‌కల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 10 తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఝరాసంగం : స్థలం ఉండి ఇల్లు కట్టుకోవాలనుకునే పేదలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న గృహలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి సుజాత సూచించారు. మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బుధవారం గృహలక్ష్మి పథకానికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. మొదటిరోజు 221 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నట్టు పేర్కొన్నారు. ఈ పథకానికి నేడే చివరి గడువు కావడంతో లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు. ప్రభుత్వం దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలంటున్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని తొగర్‌పల్లి గ్రామంలో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీసీబీ ఉమ్మడి మెదక్ జిల్లా వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం హాజరయ్యారు. కాగా ఎంపీపీ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కురుమ యాదవుల అభివృద్ధి కోసం గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌనిక శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ సంతోష్‌రెడ్డి, పశు వైద్యాధికారి సంతోష్‌రెడ్డి, వెటర్నరీ లివేస్టాక్ వెంకట రమణారెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మెన్ మాణిక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రేమా నందం, జలంధర్ యాదవ్, లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటు వేసే విధానంపై అవగాహన



నవతెలంగాణ-ఝరాసంగం

ఓటు యొక్క ప్రాముఖ్యతను చాటుతూ ఓటు వేసే విధానంపై ఈవీఎం, వివిప్యాట్, బ్యాలెట్ బాక్స్‌తో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు తెలిపారు. మండల పరిధిలోని బీడకన్నే, క్రిష్ణాపూర్, మచ్నూర్, బర్దిపూర్, పొట్టిపల్లి, ఎల్గోయి గ్రామాల్లో 11 పోలింగ్ బూత్‌లకు సంబంధించి బుధవారం అవగాహన కల్పించారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండల వ్యాప్తంగా 49 పోలింగ్ బూత్‌లు ఉన్నట్టు వారు పేర్కొన్నారు. గ్రామాల్లో ఓటు నమోదు ప్రక్రియపై మొబైల్ వ్యాన్ డ్రైవ్ చేపట్టి మిషన్లపై ఓటర్లకు అవగాహన కల్పించడం తోపాటు ఎన్నికల సమయంలో ఎలాంటి తప్పులు జరగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కానిస్టేబుల్ ఈ వీరకుమార్, గోపాల్, నర్సింలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుగుంట చౌరస్తాలో సంత ప్రారంభం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని నేరేడిగుంట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా నేరడిగుంట చౌరస్తా వద్ద బుధవారం కొత్తగా సంతను ప్రారంభించారు. అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, ఎంపీడీవో సత్యనారాయణ, జెడ్పిటిసి రమేష్, పిఎసిఎస్ చైర్మెన్ నరేందర్ రెడ్డి, నేరేడుగుంట, తాలెల్మా, కంసాన్పల్లి సర్పంచులు చందులత వీరు మల్లప్ప, లింగాగౌడ్, యాద గౌడ్, ఎంపీటీసీ కృష్ణ గౌడ్, గ్రామ కార్యదర్శి స్వామి, కాంగ్రెస్ నాయకులు జగన్ రెడ్డి శివరాజ్, రాజిరెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సంతలో వ్యాపారులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు. స్థానిక ఎమ్మెల్యే తో మాట్లాడి బోరు డ్రిల్లింగ్ చేయిస్తానని ఎంపీపీ బాలయ్య హామిని ఇచ్చారు.

ఘనంగా తన్వీర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జహీరాబాద్

మాజీ మంత్రి, కీర్తిశేషులు ఎం.డి ఫరీదోద్దీన్ తనయుడు, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్ కన్వెన్షన్‌లో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు హైదరాబాద్, సంగారెడ్డి, ఆందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మహమ్మద్ తన్వీర్ ఇంటిలో ఎమ్మెల్యే మాణిక్యరావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్, వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఢిల్లీ వసంత్‌లు మొక్కలు నాటి అక్కడి నుండి ర్యాలీగా ఎన్ కన్వెన్షన్‌కు చేరుకున్నారు. ఎన్ కన్వెన్షన్‌లో కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ ముఖ్య అతిథులతో కలసి కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. తండ్రి బాటలో నడుస్తూ.. అతి తక్కువ సమయంలోనే ప్రజల మన్ననలు పొందడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. కాగా ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు. అనంతరం సర్వమత ప్రార్థనలు నిర్వహించి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మెన్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు మహంకాళి సుభాష్, షీలా రమేష్, వైద్యనాథ్, శ్రీకాంత్ రెడ్డి, బాబి మోయుద్దిన్, సందీప్, వహీద్, వెంకటేశం, నామ రవికిరణ్ గుప్తా, అబ్దుల్లా, జహంగీర్, మోతిరామ్, వీరేశం మహంకాల్ తిరుమల, గొల్ల భాస్కర్, లావణ్య చందు, షబానా తంజీమ్ మాణిక్యమ్మ, మంజుల, సరస్వతి రెడ్డి, దాబాయి, మహమ్మద్ మతిన్, బి సతీష్, రంగా అరుణ్ కుమార్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

పలు మండలాల్లో మేరీ మిట్టి.. మేరా దేశ్





నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మేరీ మిట్టి.. మేరా దేశ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 'ఆజాదీ కా అమృత్ మహొత్సవ్' కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. స్వతంత్ర్య సమరయోధులతో పాటు, దేశ రక్షణ కోసం అమరులైన వారికి వందన సమర్పణ చేయ డమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్జున్ తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ.. భారత జాతీయోద్యమ వీరులతోపాటు మాతృభూమి కోసం అతిచిన్న వయసు లోనే ప్రాణాలర్పించిన అనేకమంది జవాన్లకు దేశ ప్రజలు ఎల్లవేళలా రుణపడి ఉంటారన్నారు. డిఫెన్స్‌లో స్పేస్ అబ్జర్వర్‌గా 19 ఏండ్లు పనిచేసిన ప్రస్తుత ఎస్‌బీఐ నాల్కల్ మేనేజర్ విశ్వేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. డిఫెన్స్‌లో పనిచేయడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విశ్వేశ్వర్‌ను ఘనంగా సన్మానించారు. తదానంతరం విద్యార్థులతో పంచప్రాన్ ప్లెడ్జ్ నిర్వహించారు. కార్యక్ర మంలో జిల్లా సీఈఓ ఎల్లయ్య, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ నాగభూషణం, అధ్యాపకులు అర్జున్ ఉన్నారు.

గుమ్మడిదల : గుమ్మడిదల గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో ఎయిర్ ఫోర్స్ అకాడమీ సిబ్బందితో బుధవారం మేరీ మిట్టి.. మేరీ దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా డీపీఓ సురేష్ మోహన్ హాజరై.. మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిమ్ముల నర్సింహా రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంపీవో దయాకర్‌రావు, పాలక వర్గ సభ్యులు ఆకుల సత్య నారాయణ, ఆకుల ఆంజనేయులు, నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సాయినగర్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం డివిజన్‌లోని శ్రీ సాయినగర్ కాలనీలో కార్పొరేటర్ పుష్ప నగేష్ బుధవారం పర్యటించారు. అక్కడ ఉన్న సమస్యల గురించి ఇంటింటికి తిరిగి బస్తి దర్శన్ కార్యక్రమం నిర్వహించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎన్ని కలప్పుడు ఇచ్చిన వాగ్దానాలను కాలనీల వారీగా అంచలంచలుగా నెరవేస్తున్నామన్నారు. ప్రజలకు ఉపయోగపడే పనులను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నామన్నారు. రామచంద్రాపురం డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. సాయినగర్ కాలనీలో మిగిలి ఉన్న సమస్యలు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ వంటి పనులను త్వరలో పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దంపతులను కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శంకర్ యాదవ్, మహేందర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజ్ కుమార్, వీరిశెట్టి, సీఎం మల్లేష్, రమేష్, ఉమాశంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎల్లవేళలా కృషి



నవతెలంగాణ-మునిపల్లి

ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పిఆర్టియు సంఘం ఎల్లవేళలా కృషి చేస్తున్నదని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్ అన్నారు. మునిపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో పీఆర్టియూ సంఘం సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన బుధవారంప్రారంభించారు. ఈ సందర్భంగా మదన్ గోపాల్ మాట్లాడుతూ.. సంఘం ఆవిర్భావం కాలం నాటి నుంచి కూడా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పిఆర్టియు అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేసిందన్నారు. ఉపాధ్యాయులు డిమాండ్ చేస్తున్న సీపీఎస్ విధానాన్ని తొలగించి.. పాత పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టడం కోసం సంఘం తీవ్రంగా కృషి చేస్తున్నదన్నారు. అదేవిధంగా సంఘంలో క్రియాశీల సభ్యత్వం కలిగిన సభ్యుల కోసం లక్ష రూపాయల బీమా సదుపాయాన్ని కూడా ప్రవేశపెట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో పిఆర్సి కమిటీ ఏర్పాటుచేసి మధ్యంతర భృతి చెల్లించే విధంగా సంఘం తరపున ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండలాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రమౌళి, సంగమేశ్వర్, జిల్లా నాయకులు సుజాఉద్దీన్ మండల నాయకులు వీరన్న రాజేశ్వర్ సిద్దేశ్వర్, ప్రవీణ్ కుమార్,శ్రీకాంత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కిరాణంలో గిరాకీ కావట్లేదని.. వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-ఝరాసంగం

కిరాణా దుకాణంలో సరిగ్గా గిరాకీ కాకపోవడంతో మన స్తాపానికి గురై ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పం టించుకున్న ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఝరాసంగం మండల కేంద్రంలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఝరాసంగం గ్రామానికి చెందిన లోడ్డ నీలకంఠం స్వామి (37) సంగమే శ్వర ఆలయం పక్కన కిరాణా షాపు పెట్టుకుని కుటుంబాన్ని పోషించే వాడు. అయితే అంతకుముందు తన సోదరుడు శివశంకర్‌తో కలిసి వ్యాపారం నిర్వహించేవాడు. గత ఆరు నెలల నుంచి తాను నూతనంగా షాప్ ప్రారంభించి వ్యాపా రం కొన సాగిస్తున్నాడు. షాపులో గిరాకీ కాకపోవడంతో మనస్తాపం చెంది బుధవారం ఉదయం 5 గంటల సమయంలో సిద్ధాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డుపై హనుమాన్ మందిర్ వెనకాల పెట్రోల్ ఒంటిపై పోసుకుని నిప్పంటిం చుకున్నాడు. కుటుంబ సభ్యులకు సమాచారం అంద డంతో హుటాహుటిన.. జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-హత్నూర

రేషన్ డీలర్ల కమిషన్‌ను క్వింటాల్‌కు రూ.70 నుంచి రూ.140కి పెంచడంతో మండల రేషన్ డీలర్లు ఆనందం వ్యక్తం చేస్తూ.. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రేషన్ డీలర్లకు ఐదు లక్షల బీమా ఆథరైజేషన్ రెన్యువల్ రెండేండ్ల నుంచి ఐదేండ్ల వరకు పెంచడం సంతోషకరమన్నారు. రేషన్ డీలర్ చనిపోతే ప్రభుత్వం తరపున అంత్యక్రియలకు పదివేల రూపాయలు సౌకర్యం కల్పించి.. తమ అభ్యున్నతికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కి ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను నాణ్యతతో చేపట్టి రెండు నెలల్లో పూర్తి చేయాలని పీఆర్ ఏఈ మధు సూచించారు. బుధవారం మండలంలోని పోతారం గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలల్లో పనులను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ బడికోలు మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి తీసుకొచ్చి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రోత్సాహంతో గ్రామంలో అభివృద్ధి పనులను వేగవంతంగా చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వీరేష్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బడికోలు ప్రభాకర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

కలెక్టర్ చేతుల మీదుగా గోడ పత్రిక ఆవిష్కరణ



నవతెలంగాణ-మెదక్

మెదక్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు, వృత్తి నైపుణ్య శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బిట్ల నరసింహులు, గిర్ని ప్రభు గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లో కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆగస్టు 19 జరిగే వృత్తి నైపుణ్య శిక్షణ శిబిరంలో రాష్ట్ర అధ్యక్షులు షేక్ హుస్సేన్, రాంబాబు, ప్రసాద్ పాల్గొని ఫోటోగ్రఫీలో వస్తున్న మార్పులు, కొత్త టెక్నాలజీలో ఉన్న మెలకువల గూర్చి వివరిస్తారన్నారు. జిల్లాలోని అన్ని మండలాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కోశాధికారి నాగరాజు, బసవరాజు, విగ్నేష్, బేతయ్య, గిరి, శ్రీకాంత్, రంజిత్, సుమన్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-కౌడిపల్లి



మండలంలోని రాయిలపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల నోడల్ అధికారి బాలరాజ్, సర్పంచ్ కుర్మ శేఖులు ఆధ్వర్యంలో 30 స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. చిలిపిచెడ్ మండలం గంగారం ఉపసర్పంచ్ సుధీర్ రెడ్డి సహకారంతో ఈ క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుర్మశేకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల్‌రాజ్ మాట్లాడుతూ చదువులతో పాటు క్రీడల్లో కూడా ముందుండాలన్నారు. స్పోర్ట్స్ డ్రెస్సుల దాత సుధీర్ రెడ్డి మాట్లాడుతూ తన వంతు సహాయంగా స్పోర్ట్స్ డ్రెస్సులు ఇప్పించడం జరిగిందన్నారు. అనంతరం సర్పంచ్ కుర్మ శేఖులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల్ రాజు సుధీర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు శంకర్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నే నర్సింలు ముదిరాజ్, అమరేందర్ గౌడ్, పీఈటి కృష్ణ గౌడ్, ఉపాధ్యాయులు సరిత, యాదగిరి, మార్కండేయ, స్వప్న, నాగలత, కృష్ణవేణి, దీపిక, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గౌతోజిగూడకు బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ర్యాకల హేమలత శేఖర్ గౌడ్ దత్తత గ్రామం గౌతోజీగూడ గ్రామానికి బస్సు సౌకర్యాన్ని కల్పించాలంటూ మేడ్చల్ డిపో అసిస్టెంట్ మేనేజర్‌ను ఉప సర్పంచ్ రేణు కుమార్ కోరారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆదేశాల మేరకు మేడ్చల్ నుంచి పరికిబండ మీదగా తూప్రాన్‌కి వెళ్తున్న ఆర్టీసీ బస్సును గౌతోజిగూడ గ్రామం లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ పంచమి రేణు కుమార్‌లు మేడ్చల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావుకు వినతి పత్రం అందజేశారు. దాంతో వెంటనే స్పందించి త్వరలో గౌతోజిగూడకు బస్సు వచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ వెంకటేశ్ లు ఉన్నారు

ఎమ్మెల్యేను కలిసిన బ్రాహ్మణ సంఘం నాయకులు

నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని బుధవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సాపూర్ డివిజన్ పరిధిలోని బ్రాహ్మణ సంఘం నాయకులు కలిశారు. నర్సాపూర్ పట్టణంలో బ్రాహ్మణ సంఘం కమిటీ హాల్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడంతో. ఎమ్మెల్యే మదన్ రెడ్డికి, బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం డివిజన్ అధ్యక్షులు హరి ప్రసాద్ శర్మ, కార్యదర్శి మాణిక్యం శర్మ సంఘ సభ్యులు మధు శ్రీ శర్మ, హరికృష్ణ శర్మ, జయదేవ శర్మ, మురళీధర్ ,తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో మొక్క నాటిన కలెక్టర్

నవ తెలంగాణ-మెదక్ టౌన్



హరితహారం కార్యక్రమాన్ని పురస్కరించుకొని మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో బుధవారం కళాశాల ప్రిన్సిపల్ గణపతి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి సుధాకర్, శరత్ రెడ్డి, శేఖర్, అంజయ్య, మెదక్ తహసిల్దార్ శ్రీనివాస్, బీకాం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ-చేగుంట



మండలంలోని చిన్న శివనూర్ గ్రామంలో ఇటీవల మరణించిన చింతకుంట వెంకటి కుటుంబాన్ని బుధవారం స్థానిక సర్పంచ్ కొటారి అశోక్ పరామర్శించారు. అనంతరం వారికి బియ్యం, ఆర్థిక సహాయం నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యురాలు కొఠారి రేణుక, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉచిత బస్ పాస్‌ల పంపిణీ


నవతెలంగాణ-టేక్మాల్



దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మెదక్ డిపో మేనేజర్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ సుప్రజా భాస్కర్ చేతుల మీదుగా దివ్యాంగులకు ఉచితంగా రాయితీ బస్సు పాసులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ డిపో మేనేజర్‌కు దివ్యాంగులకు రాయితీ ఉచిత బస్సు పాసులు అందజేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు వారి ఆర్థిక సమస్యలను గుర్తించి రూ.3016ల నుంచి రూ.4016 లు అదనంగా మరో వెయ్యి రూపాయలు పెంఛన్ పెంచిందని గుర్తుచేశారు సీఎం కేసీఆర్, ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, మంత్రి హరిష్ రావులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బత్తుల వీరప్ప, టీఎస్ ఆర్ టి సి విలేజ్ ఆఫీసర్ దొడ్ల సంగమేశ్వర్, మాజీ ఎంపీటీసీ కుమ్మరి సిద్దయ్య జిల్లా యువత కార్యదర్శి నాయకోటి భాస్కర్, జోగయ్య, శంకరప్ప, అమృతప్ప, సంతోష్, యాదగిరి, అశోక్, కిష్టయ్య, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు

కుట్టు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నార్సింగి



మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ సబిత రవీందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర భవనం, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి, నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ (ఎన్.ఏ.సి) సహకారంతో నిర్వహించ బోయే 90 రోజుల ఉపాధి శిక్షణలో భాగంగా టైలరింగ్ శిక్షణ కొరకు ఎంపికైన అభ్యర్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎన్.ఏ.సీ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ తన్నీరు రాము, ఎన్.ఏ.సీ మెదక్ జిల్లా ఇంచార్జి నిజాముద్దీన్‌లతో పాటు జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, నార్సింగి గ్రామ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా, ఎంపీటీసీ సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఆడవారు తమ స్వంత కాళ్ళపై నిలబడటమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 30 మందితో మొదటి బ్యాచ్‌ను ఏర్పాటు చేసి బుధవారం నుంచి టైలరింగ్‌లో నైపుణ్యం కలిగిన శిక్షకురాలితో ఉచిత శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. ఎంపిపి మాట్లాడుతూ ఎంపిడిఓ ఆనంద మేరీ కృషితో టైలరింగ్ శిక్షణ శిబిరం ఏర్పాటు జరిగిందన్నారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ స్త్రీల అభివృద్ధితో రాష్ట్ర, దేశాభివృద్ధి ముడిపడి ఉందన్నారు. అనంతరం తరగతులకు ఎంపికైన వారికి స్టడీ మెటీరియల్, అప్రాన్ అందజేశారు. ఎన్.ఏ.సీ ఆధ్వర్యంలో ఎంపిపి, జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలకు సన్మానం నిర్వహించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ప్రాముఖ్యం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్



ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ప్రాముఖ్యమైనదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఓటు హక్కును కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. బుధవారం మెదక్ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటు హక్కు కార్యక్రమంలో భాగంగా ఓటర్ల నమోదుపై అహగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశం అతి పెద్ద సార్వభౌమత్వాన్ని కలిగి ఉన్నదని, 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘం ఏర్పడినప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని జరుపుకుంటున్నాట్లు తెలిపారు. జిల్లాలో ఉన్న 73 ప్రభుత్వ, ప్రయివేటు, ఉన్నత విద్య కళాశాలలో 15 రోజుల పాటు ఓటర్ నమోదు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానం అందుబాటులో ఉందని, విద్యార్థులు అందరూ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవచ్చునని, తద్వారా ఓటర్ నమోదు చేసుకోవచ్చన్నారు. మొబైల్ వాహనం ద్వారా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఖచ్చితంగా ఓటు నమోదు చేసుకోవాలన్నారు. కళాశాలలో ఎలక్ట్రిక్ ఓటింగ్ యంత్రం పనిచేయు విధానంపై ఎన్నికల సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ముఖ్యమైనదని తెలిపారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమములో జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి, ఆర్డీవో అంబాదాస్ రాజేశ్వర్, తహశీల్దార్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ గణపతి , అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీలతో గ్రామాలకు కొత్త కళ

- క్యాంపు కార్యాలయంలో సంబరాలు
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాపన్నపేట



గ్రామాల అభివృద్ధిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించి మధిర గ్రామాలను, తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల కొత్తగా ఏర్పడిన పాపన్నపేట మండల పరిధిలోని శేరి పల్లి, తమ్మాయిపల్లి, జయపురం, కందిపల్లి గ్రామాలు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు అయ్యాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు తమ గ్రామాల నుంచి ర్యాలీగా బయలుదేరి మెదక్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. అనంతరం టపాకాయలు కాల్చి మిఠాయిలు తినిపించారు. ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ పట్టణాలను తలపించే తీరున అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు. చిన్న పంచాయతీలు ఏర్పాటు వల్ల మధిర గ్రామాలు, తండాల్లో సౌకర్యాలు మెరుగుపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి,ఎంపీటీసీ మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు కే నర్సింలు, తమ్మాయి పల్లి అనిల్ రెడ్డి, కంది పల్లి కృష్ణ, సాయిలు, కిషన్ మల్లేశం, సురేందర్, లక్ష్మా గౌడ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు

- ప్రత్యేక పంచాయతీలతో కొత్త కళ
- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అనే నానుడి ప్రకారం సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి మధిర గ్రామాలను, తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మెదక్ నియోజకవర్గంలోని పాపన్నపేట మండలంలో గల శేరిపల్లి, తమ్మాయిపల్లి, జయపురం, కందిపల్లి గ్రామాలు కొత్త గ్రామ పంచాయతీలుగా ఏర్పాటయ్యాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు తమ గ్రామాల నుంచి ర్యాలీగా బయలు దేరి మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తరలివచ్చారు. అనంతరం టపాకాయలు కాల్చి మిఠాయిలు తినిపించారు. ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ పట్టణాలను తలపించేలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఉన్నట్లు చెప్పారు. చిన్న పంచాయతీల ఏర్పాటు వల్ల మధిర గ్రామాలు, తండాల్లో సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట ఏఎంసీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు నర్సింలు, కిషన్ మల్లేశం, సురేందర్, లక్ష్మాగౌడ్, సత్యం పాల్గొన్నారు.

కొచ్చేరువు తాండ గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్ :



కొచ్చేరువు తాండ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హవెలి ఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొచ్చేరువు తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని నాలుగు, ఐదవ వార్డులలో ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధుల(సీడీపీ) నుంచి మంజూరు చేసిన రూ.10.00 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ నిర్మాణ పనులను ఎంపీపీ శేరి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేరి నారాయణరెడ్డి మాట్లాడుతూ గిరిజన తండాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతో సాధ్యమని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తార బాయి జమ్లా నాయక్ సర్పంచులు మహిపాల్ రెడ్డి, నోముల సవిత శ్రీకాంత్, బీఆర్ఎస్ యువ నాయకులు శ్రీను నాయక్,బీఆర్ఎస్ అధ్యక్షులు మోహన్ నాయక్,మాజీ ఎంపీటీసీ రౌజ నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, వార్డు మెంబర్‌లు రెడ్య నాయక్, శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ కిషన్, కంలా నాయక్, సుభాష్ నాయక్, సురేష్ నాయక్, నరేందర్ నాయక్, భాస్కర్ నాయక్, గణేష్ నాయక్, తదితరులు ఉన్నారు.

నిబద్ధత కలిగిన పార్టీ బీజేపీ

నవతెలంగాణ- నిజాంపేట



దేశం కోసం ధర్మం కోసం పాటు పడుతూ నిబద్ధత కలిగిన పార్టీ బీజేపీ అని, తనకు సరైన నాయకత్వం చూపుతుందని జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం జెడ్పీటీసీ కార్యాలయంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ తో కలిసి జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విజయకుమార్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, హుజరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో సుమారు 25 వేల మంది కార్యకర్తలతో కలిసి బీజేపీలో చేరినట్లు తెలిపారు. మెదక్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో పొమ్మనలేక పొగ పెట్టినట్లు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, తనపై చేసిన నిర్వాహకం భరించలేకనే మనస్థాపం చెంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. ప్రజల కోసం ప్రజా గొంతుకనై ప్రజల సమస్యలపై ప్రశ్నించేందుకు ప్రజల మన్నలను పొందేందుకు ముందుకు వెళ్తామన్నారు. మనం మనతో ఉన్న కార్యకర్తలను కాపాడుకోవాలనే బీజేపీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల బీజేపీ నాయకులు ఆకుల రమేష్, బాజా అంజయ్య, బీజేపీ కార్యవర్గ సభ్యులు రాజలింగం, బీజేవైఎం ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం కేసును ఛేదించిన పోలీసులు

నవతెలంగాణ-నార్సింగి





మండలంలోని శంకాపూర్ అటవీ ప్రాంతంలో ఈ నెల 4వ తేదిన కుళ్ళిన స్థితిలో లభ్యమైన గుర్తు తెలియని మృత దేహం కేసును పోలీసులు ఛేదించారు. కేసు వివరాలను నార్సింగి ఏ.ఎస్.ఐ శంకర్ వివరించారు. మృత దేహం చిన్న శంకరంపేట్ మండలం రామాయిపల్లి గ్రామానికి చెందిన బాగన్నోల్ల నర్సింలు (50)గా గుర్తించారు. నర్సింలుకు మతిస్థిమితం లేదని చాలా సార్లు ఇంటి నుంచి వెళ్లిపోయే వాడని, గతంలో తప్పి పోతే శంకరంపేట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, నార్సింగి మండలం నర్సంపల్లి గ్రామంలోని దర్గా దగ్గర దొరికాడన్నారు. కుటుంబీకులు అతన్ని తీసుకుని వెళ్లిన మరుసటి రోజు చివరి సారి 3 జూలై నాడు మళ్ళీ వెళ్లిపోయాడని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు. మతి స్థిమితం సరిగ్గా లేనందు వల్ల గుంపుగా ఉన్న మనుష్యులను చూడగానే ఎక్కడికో వెళ్ళి దాక్కునే వాడన్నారు. ఆకలి వేస్తే ఎవరైనా స్వతహాగా అన్నం పెడితే తినే వాడని లేక పోతే అలాగే పస్తులు ఉండే వాడని తెలిపారన్నారు. అలాగే శంఖాపూర్ అటవీ ప్రాంతానికి చేరుకుని, ఆకలికి తట్టు కొలేక ప్రాణాలు విడిచి పెట్టాడన్నారు. ఈ నెల 4వ తేదీన ఫారెస్ట్ గార్డు డ్యూటీలో భాగంగా అటుగా వెళ్ళినప్పుడు మృత దేహం వెలుగు చూసిందన్నారు. మృత దేహంపై లభ్యమైన వెండి కడియం, నడుముకి ప్లాస్టిక్ తాడుతో కట్టి ఉన్న తాళం చెవి, ఒంటిపై లభ్యమైన మృతుడు వేసుకున్న బట్టలతో అతని కుటుంబ సభ్యులు మృత దేహాన్ని గుర్తించారన్నారు. పోలీసుల పరిశోధనలో భాగంగా మృతుని నడుముకి ఉన్న తాళంచెవి తో మృతుని ఇంట్లో ఉన్న అతని గల్లా పెట్టే తాళాన్ని తీయగా తాళం తెరుచు కుందని ఏ.ఎస్.ఐ శంకర్ వివరించారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి రేషన్ డీలర్ల పాలాభిషేకం

నవతెలంగాణ-మెదక్



రేషన్ డీలర్ల కమిషన్ రెట్టింపు చేసినందుకు మెదక్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రేషన్ డీలర్ల కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. రేషన్ డీలర్ల కమిషన్ రూ. 70లు ఉండగా రూ. 140లకు పెంచడం ఆనందంగా ఉందన్నారు. కమిషన్ పెంపుకు సహకరించిన మంత్రి హరీష్ రావు, పౌరసరఫాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, రాష్ట్ర సలహాదారులు దేవేందర్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు నాయికోటి రాజులకు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే రేషన్ డీలర్లకు రూ.5 లక్షల బీమా, డీలర్ చనిపోతే రూ.10000ల ఎక్స్గ్రేషియా, గోదాం వద్ద వే బ్రిడ్జిలు ఏర్పాటు, లైసెన్స్ రెండు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాలకు వరకు పెంచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, జిల్లా కోశాధికారి శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రభాకర్, ఆయా మండలాల బిక్షపతి, సత్యనారాయన, శ్రీనివాస్, పాపయ్య, నర్సింలు, షేకులు, ముజీబ్, అజయ్, నర్సింలు, భూపతి గౌడ్, శంకరయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడిగా రాజేష్ గౌడ్





నవతెలంగాణ-నార్సింగి : దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నార్సింగి మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన రాజేష్ గౌడ్‌ను మండల బీసీ సెల్ అధ్యక్షునిగా నియమించారు. చెరుకు శ్రీనివాస్ రాజేష్ గౌడ్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన బీసీ సెల్ అధ్యక్షుడు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దల నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని, మండలంలో పార్టీ ఎదుగుదలకు శాయ శక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మండలం పెద్ద తాండా కు చెందిన బీ.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు రాములు నాయక్, నర్సంపల్లి గ్రామానికి చెందిన సురేష్ గౌడ్‌లు మరి కొంత మంది యువకులతో కలిసి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ నాయకుడు ఈరప్ప యాదగిరి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వినోద్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి, మండల ఫిషర్మేన్ అధ్యక్షుడు సుధాకర్, మండల మైనారిటీ అధ్యక్షుడు రఫీఖ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవీందర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల కో ఆర్డినేటర్ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, నర్సంపల్లి గ్రామ అధ్యక్షుడు అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

నవ తెలంగాణ-హవేలీ ఘనపూర్



గ్రామాల్లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని హవేలి ఘనాపూర్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొచ్చేరువు తండాలో ఆజాది కా అమృత్ మహెూత్సవ్‌లో భాగంగా మేరి మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా కొచ్చెరువు గ్రామ పంచాయతీలో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మడావత్ తార బాయ్ జమ్లా నాయక్ ఆధ్వర్యంలో అమృత్ వాటికా ఏర్పాటు చేయుటకు 75 మొక్కలను పల్లె ప్రకృతిలో మొక్కలు నాటారు. మిట్టి కో నామన్ వీరన్ కో ను ఏకీకృతం చేయడానికి చేతిలో మట్టి పట్టుకొని ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సర్పంచులు మైహిపాల్ రెడ్డి, నోముల సవిత శ్రీకాంత్,బిఆర్ఎస్ మండల నాయకులు శ్రీను నాయక్ గ్రామపంచాయతీ కార్యదర్శి అశోక్, సీనియర్ మేట్ శ్రీనివాస్, కిషన్,సర్దార్ నరేష్,సంగీత తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపైన అవగాహన

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్





వర్షాకాలంలో పిల్లలకు అనేక వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున వాటిబారిన పిల్లలు పడకుండా ముందు జాగ్రత్తగా జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోతరాజుపల్లి పాఠశాల లో వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగహన కల్పించారు. పాఠశాల పిల్లలు భోజనానికి ముందు, తరువాత చేతులు కడుక్కోవడం, రోజువారీ శారీరక వ్యాయామం, ఆటలు, క్రీడలు ఆడటం, అనారోగ్యం బారిన పడకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, హ్యాండ్ వాష్ చేసుకునే విధానం వంటి వాటి గురించి జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన హ్యాండ్ వాష్ లిక్విడ్ సరఫరా చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రక్ష సెక్యూరిటీ సిబ్బంది వెంకటపతిరాజు, రామకృష్ణ, ఏసుదాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్, ఉపాధ్యాయులు పద్మజ, దత్తు జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, జి.యం.ఆర్ వాలంటీర్స్ నాగలక్ష్మి, పొచలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హామీతో పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె తాత్కాలికంగా విరమణ



నవ తెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్, సిద్దిపేట అర్బన్

గ్రామ పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మెను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ హామీతో తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని, నేటి నుంచి కార్మికులు విధుల్లో చేరతారని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ రెహమాన్‌కు సమ్మె విరమణ నోటీసులు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు, వివిధ మండలాల బాధ్యులు రాజమౌళి, శంకర్, యాదగిరి, రాయ నర్సు, మల్లయ్య, సాయిలు, దుర్గయ్య, సమ్మయ్యతదితరులు పాల్గొన్నారు.

డీఎస్పీ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఈ నెల 12న సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవ సభను విజయవంతం చేయాలని జిల్లా డీఎస్పీ ఉపాధ్యక్షుడు బోయిన సదన్ మహరాజ్ కోరారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధర్మ సమాజ్ పార్టీ ప్రథమ జిల్లా ఆవిర్భావ సభకి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ విశారదన్ మహరాజ్ హాజరవుతారని తెలిపారు . జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ ,సభ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. సభకు బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు,విద్యార్థులు, యువకులు, ప్రజాస్వామ్యవాదులు, అగ్రకుల పేదలు, భారత రాజ్యాంగ ప్రేమికులు అందరూ కూడా అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మండల కమిటీ నాయకులు చెంచల ఎల్లన్న, భిక్ష మహరాజ్ పాల్గొన్నారు.

ఉచిత లైసెన్స్ పత్రాలు అందుకున్న యువకులు



నవ తెలంగాణ - దౌల్తాబాద్

జిల్లా కేంద్రమైన సిద్దిపేట పట్టణంలో బుధవారం జిల్లా రవాణా కార్యాలయంలో దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు సొంత నిధులతో ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ క్యాంపు నిర్వహించిన విషయం మనందరికీ తెలిసిందే. బుధవారం మండల పరిధిలోని శేరిపల్లి బంధారం గ్రామాలకు చెందిన120 మంది యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలు అందజేశామని బిజెపి మండల అధ్యక్షులు పోతరాజు కిషన్ అన్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్ రావు సొంత నిధులతో ఆసక్తిగల యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను అందజేయడం సంతోషకరమని ఆయన అన్నారు. ఉపాధ్యక్షులు గడ్డమీది స్వామి, రాజు ఆంజనేయులు కమ్మరి యాదగిరి కోరింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

గర్భిణులకు సామూహిక శ్రీమంతలు



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల పరిదిలోని నిర్మల్ నగర్ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్యశాఖ వారి ఆదేశానుసారం బుధవారం అంగన్వాడీ వర్కర్ అనిత గర్భిణులకు సామూహిక శ్రీమంతలు నిర్వహించారు. అనంతరం వారికి పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించారు. మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని సమయానుకూలంగా తీసుకోవాలని తెలిపారు. గుడ్లు, పాలు, పండ్లు ప్రతి రోజు ఆహారంలో తీసుకోవాలని సూచించారు.బలమైన ఆహారాన్ని తీసుకుంటేనే తల్లిబిడ్డల ఆరోగ్యం బాగుంటుంది అన్నారు. మంచి ఆహారం అందినప్పుడే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం గా ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు ఐక్యంగా పోరాడాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

న్యాయవాదులు ఐక్యమత్యంతో పోరాడితేనే న్యాయవాదుల రక్షణ చట్టం వస్తుందని న్యాయవాది, పోస్ట్ కార్డ్ ఉద్యమకారులు మహమ్మద్ నిజామోద్దీన్ రషీద్ అన్నారు. న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు కొరకు ప్రారంభించిన పోస్ట్ కార్డ్ ఉద్యమం నెల రోజులు పూర్తి చేసుకొని ముందుకు సాగుతుంది. ఈ పోస్ట్ కార్డ్ ఉద్యమం సందర్భంగా బుధవారం సిద్దిపేట జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్ లో పోస్ట్ కార్డ్ ఉద్యమం విజయవంతంగా కొనసాగింది. పోస్ట్ కార్డ్ ఉద్యమంలో సిద్దిపేట జిల్లా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని దేశ ప్రధానమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరుతూ పోస్ట్ కార్డులను రాసి పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎస్ఎల్బీసీ సమావేశాలకు రైతు సంఘాలను ఆహ్వానించాలి



నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్

ఎస్ఎల్బీసీ సమావేశాలకు రైతు సంఘాలను ఆహ్వానించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చల్లారపు తిరుపతిరెడ్డి కోరారు. ఎస్ఎల్బీసీ సమావేశాలకు రైతు సంఘాలను ఆహ్వానించాలని కోరుతూ బుధవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చెల్లారపు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఏవోకు వినతిపత్రం అందజేశారు.

మొక్కలు మానవజాతికి జీవనాధారం



నవతెలంగాణ దౌల్తాబాద్

దౌల్తాబాద్, గాజులపల్లి, ఉప్పరపల్లి తదితర గ్రామాలలో సర్పంచులు ముత్యంగారి యాదగిరి, అప్పవారి శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి హంసకేతన్ ఆధ్వర్యంలో బుధవారం మొక్కలు నాటారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు కేంసారం నాగ రాజు, వార్డు సభ్యులు మశెట్టి నరేష్ గుప్తా, మారుపాక యాదమ్మ ,కనకయ్య, యూత్ సభ్యులు ప్రేమ్ కుమార్ పాశం ఏసుప్రభు పంజా ఎల్లం దౌల్తాబాద్ పంచాయితి కార్యదర్శి మెరుగు యాదగిరి పాల్గొన్నారు.

మద్దూరులో గృహలక్ష్మి దరఖాస్తులు 306



నవతెలంగాణ మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి ఇండ్ల కోసం 306 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్‌గౌడ్ బుధవారం తెలిపారు. ఈనెల 8వ తేదీ నుంచి పదో తేదీ వరకు గృహలక్ష్మి దరఖాస్తుల కోసం ప్రభుత్వం జీవో జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా లబ్దిదారులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు రెండు రోజుల్లో 306 మంది లబ్దిదారులు గృహలక్ష్మి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

హైమాక్స్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ, ఎఫ్డీసీ చైర్మెన్



నవతెలంగాణ-మర్కుక్

దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ నేతృత్వంలో అగ్రగామిగా నిలిపారని ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గణేశ్ పల్లి గ్రామంలో ప్రధాన కూడలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర ఎమ్మెల్సీ నిధులను రూ1.50 లక్షలతో ఏర్పాటు చేసిన హైమాక్స్ లైట్లను మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, గణేశ్ పల్లి సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, ఎంపీటీసి గోలి నరేందర్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయాంలో పట్టణాలకు దీటుగా పల్లెలు సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుట్ట మహేష్, అంగడి కిష్టాపూర్ మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, నాయకులు శ్రీనివాస్, బలరాజు, హరికృష్ణ, బీంరాజు, రాంచంద్రం, రాంరాజు, అయ్యాలం తదితరులున్నారు.

బైండ్ల సంఘం ఐక్యతగా ముందుకు సాగాలి



బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్

నవతెలంగాణ - చిన్నకోడూరు

బైండ్ల సంఘం సభ్యులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని బీఆర్ఎస్ పార్టీ చిన్నకోడూరు మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రమైన చిన్నకోడూరులో బుధవారం బైండ్ల సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బైండ్ల కులం వారికి గ్రామంలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారనీ తెలిపారు. చిన్నకోడూరు గ్రామపంచాయతీ పాలకవర్గంలో వార్డు మెంబర్లుగా, ఉప సర్పంచ్ గా, రేషన్ డీలర్, అల్లీపూర్ పిఎసిఎస్ డైరెక్టర్, చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవులు బైండ్ల వారు నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బైండ్ల సామాజిక వర్గానికి సమాజంలో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ముందుకు సాగుతున్నారని, గుర్తింపును కలిగి ఉన్నారని తెలిపారు. కేవలం కులవృత్తిని చేసేందుకు మాత్రమే పరిమితం కాకుండా పేదరిక నిర్మూలనకు కృషి చేసి మంచి భవిష్యత్తును అందుకోవాలని కాంక్షించారు. గౌరవ అధ్యక్షుడు కనకయ్య, అధ్యక్షుడు నర్సయ్య, ఉపాధ్యక్షుడు ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి చిన్న నర్సయ్య, కోశాధికారి నర్సయ్య, క్యాషియర్ రాజయ్య, సలహాదారులు సేనాపతి, రాంబాబులను సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కాముని ఉమేష్ చంద్ర, స్థానిక ఎంపీటీసీ -1 పానుగంటి శారదా రమేష్, ఎంపిటిసి-2 మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్, ఉపసర్పంచ్ తడ్కమడ్ల శ్రీకాంత్, ఏఎంసీ డైరెక్టర్ బైండ్ల సుధాకర్, కిషన్, ప్రసాద్, నవీన్, భరత్ కుమార్, వెంకటేష్, రాజు, రోహిత్, వంశీ, అశోక్, ప్రశాంత్, మహేష్, శ్రీను, రవి, అంజి, భాను తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు మద్దతుగా నిలిస్తే బీఎస్పీపై దాడులా?

మండల బీఆర్ఎస్ నాయకులపై బీఎస్పీ నాయకుల ధ్వజం



నవతెలంగాణ-బెజ్జంకి

దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని ప్రజా ప్రతినిధులకు విన్నవించుకోవాడానికి పంచాయతీ కార్మికులకు మద్దతుగా నిలిచిన బీఎస్పీ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు సహనం కోల్పోయి దాడులు చేస్తారా అని బీఎస్పీ నాయకులు ధ్వజమెత్తారు. బీఎస్పీ నాయకులపై బీఆర్ఎస్ నాయకుల దాడిని నిరసిస్తూ అఖిలపక్షం నాయకులు మండల బంద్ కు పిలుపునిచ్చారు. బుధవారం అఖిలపక్షం నాయకులకు పోటీగా బీఆర్ఎస్ నాయకులు పాల్గొనడంతో మండల కేంద్రంలో బంద్ పాక్షికంగా జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో చొరవచూపాల్సిన ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు సహనం కోల్పోయి దాడికి పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించే హక్కును హరించడమేనన్నారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడానికి అఖిలపక్షం నాయకులు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. బీఎస్పీ, సీపీఐ(ఎం), సీపీఐ, కాంగ్రెస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

అసత్యారోపణలు మానుకోవాలి

పంచాయతీ కార్మికుల సమస్య సాకుతో బీఎస్పీ నాయకులు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను అడ్డుకునేందుకు యత్నించి.. పోలీసుల సమక్షంలో దురుసుగా ప్రవర్తించారని, బీఆర్ఎస్ ప్రభుత్వంపై అఖిలపక్ష నాయకులు అసత్యారోపణలు మానుకోవాలని మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజల ప్రయోజనార్థం ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్న ఎమ్మెల్యే రసమయిపై, ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వంపై అర్థరహితమైన అనుచిత వ్యాఖ్యలు చేయడం అఖిలపక్షం నాయకులకు తగదని హితవు పలికారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం





నవతెలంగాణ-మద్దూరు

యూత్ కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవాన్ని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్కురి కమలాకర్ యాదవ్ ఆధ్వర్యంలో దూల్మిట్ట మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేదినుంచి డోర్ టు డోర్ క్యంపేనింగ్ లో అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ సైనికులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించాలనీ ఆయన కోరారు రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన అన్నారు బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన కోరారు సంక్షేమ పథకాల లబ్దిదారులను గ్రామ సభల ద్వారానే ఎంపిక చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, బేక్కల్ సర్పంచ్ బాలరాజు యాదవ్, కొండాపూర్ ఎంపీటీసీ ఇళ్లవత్ నముకు,ఉప సర్పంచ్ జెల్ల శ్రీనివాస్,మాజీ సర్పంచ్, నర్సింహులు, యాదగిరి నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ దూలం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో పలువురికి పండ్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరాగాంధీ యువత రాజకీయాలోకి వచ్చేందుకు 1960 ఆగస్టు 9 వ తారీఖున స్థాపించిందన్నారు. రాజకీయాలలో యువత పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భీంరెడ్డి మల్లారెడ్డి, వేల్పుల వెంకటస్వామి, బందెల బాలకిషన్ , బైరీ సుధాకర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచూరి శ్రీనివాస్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన శ్రీకాంత్, గ్రామశాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పిడిశెట్టి సాయి, ఉపాధ్యక్షుడు చందూ, నాయకులు మనోహర్ పాల్గొన్నారు.

వైన్స్ టెండర్లకు ఇచ్చే గడువు గృహలక్ష్మికి ఇవ్వరా



నవ తెలంగాణ-సిద్దిపేట

వైన్స్ టెండర్లకు గడువు పదిహేను రోజులు ఇచ్చి, గృహలక్ష్మికి మూడు రోజులు ఇస్తారా, ఈ ప్రభుత్వానికి మద్యం పైన వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ బీద ప్రజలపైన లేదని కాంగ్రెస్ జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ సూర్య వర్మ అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకోడానికి గృహలక్ష్మి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అందించే మూడు లక్షల ఆర్థిక సహాయానికి రెండు రోజులే ఇవ్వడం సిగ్గు చేటని విమర్శించారు. మద్యం షాపులకు మూడు నెలల ముందు టెండర్లు వేసి, వాటి గడువు పదిహేను రోజుల గడువు పెంచారని, అదే గృహలక్ష్మికి ఎందుకు వర్తింపచేయరన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రతి పేద వారికి గృహాలు ఇచ్చారన్నారు. కాని ఈ ప్రభుత్వం పేద ప్రజల కోసం హడావుడి చేయడం తప్ప ఏమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఒబిసి సెల్ మండల అధ్యక్షులు గరిపల్లి వెంకటి, బంక చిరంజీవి యాదవ్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సామల సంతోష్, సేవాదళ్ డిసిసి ప్రధాన కార్యదర్శి మోతే కుమార్, మైనార్టీ నాయకులు అర్షద్, మున్నా, సిరాజ్ , అనిల్ తదితరులు పాల్గొన్నారు.

యూరియా బస్తాల పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు : రైతుల సౌకర్యార్థం నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామంలో బుధవారం పాలమాకుల సొసైటి ఆధ్వర్యంలో యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ సొసైటి పరిధిలోని గ్రామాలలో ప్రతి గ్రామానికి యూరియా సరఫరా చేయడానికి మంత్రి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించాడన్నారు. డి.సి.ఎం.ఎస్ చైర్మన్ శివకుమార్ తో మాట్లాడి ప్రతి గ్రామానికి యూరియా బస్తాలను పంపిణీ అయ్యేలా చొరవ తీసుకున్నందుకు రైతుల తరపున మంత్రి, డీసీఎంఎస్ శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే జేపీ తండా, దర్గపల్లి, బద్దిపడగ, రాంపూర్ మగ్దుంపూర్ గ్రామంలో యూరియా బస్తాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

పశువులకు సీజన్ వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలి



నవతెలంగాణ-మర్కుక్

సీజన్ వ్యాధులు రాకుండా గొర్రెలు, మేకలకు, పశువులకు టీకాలను రైతులు తప్పనిసరిగా వేయించాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పశువైద్య శిబిరాన్ని మర్కుక్ పశు వైద్యాధికారితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో పశువులకు వేసే మందులు వేయించి, సీజన్ వ్యాధులు రాకుండా చూడాలన్నారు.ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశు వైద్య సిబ్బంది మధుర, అరుణ్ కుమార్, రవీందర్, లక్ష్మి, శ్రీలత, గ్రామ రైతులు, తదితరులున్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోవడం సరికాదు

కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రవణ్



నవ తెలంగాణ-మిరు దొడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుండా వదిలేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు లేక పేద ప్రజలు గ్రామాల్లో ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. మిరుదొడ్డి మండలం పెద్ద చెప్యాల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కాంగ్రెస్ నాయకుడు శ్రవణ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అసంపూర్తిగానే డబుల్ బెడ్ రూమ్ నిర్మాణ పనులను వదిలేయడమేంటని ప్రశ్నించారు. ప్రజల సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. వెంటనే గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడం తప్ప, క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూపాల్ గౌడ్, మాడెల రాజేశం, గుట్టలు, సంజీవరెడ్డి, జోగ్యారి భాస్కర్, పర్షియా , హరీష్, మహేష్‌లు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని కిషన్ నగర్ లో ఐవోసి బిల్డింగ్ వద్ద సీసీ రోడ్ల నిర్మాణం పనులను బుధవారం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొందరలోనే కిషన్ నగర్‌లో నిర్మించిన ఐవోసి బిల్డింగ్ ప్రారంభమవుతుందన్నారు. హుస్నాబాద్ మండల ప్రజలకు అందుబాటులో సేవలు ఉంటాయన్నారు. ఐఓసీ బిల్డింగ్ వద్ద సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ డి ఈ ఈ సదాశివ రెడ్డి, హుస్నాబాద్ ఏ ఈ పోగుల స్నేహ,కాంట్రాక్టర్ చిన్న, వాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, పిఆర్సి కమిటీ వేయాలని, జులై 1 నుంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మధ్యంతర భృతి ప్రకటించాలని, ప్రభుత్వం ప్రత్యేక చొరవతో ఉపాధ్యాయుల పదోన్నతుల బదిలీలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. డిమాండ్ల సాధన కొరకు జిల్లా కేంద్రాల్లో ఈ నెల 12న ధర్నాలు, ర్యాలీలు, సెప్టెంబర్ ఒకటిన హైదరాబాదులో మహాధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్ ను ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా నాయకులు ఆవిష్కరించారు. అంతకుముందు తెలంగాణ ప్రజా గాయకుడు, యుద్ధనౌక గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పండిట్ , పిఈటీలకు ప్రమోషన్ కల్పించాలని , నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఎస్పిసి నాయకులు జీ తిరుపతిరెడ్డి, టి యాదగిరి, టి రాజు రెడ్డి సిహెచ్ విజేందర్ రెడ్డి, ఎం కృష్ణ, సత్యనారాయణ, శివాజీ, రాజి రెడ్డి, శ్రీనివాస్, రాజయ్య,మల్లయ్య నిరంజన్, శ్రీకాంత్, తిరుపతి , సోమయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో అక్షరాభ్యాసం



నవతెలంగాణ-మర్కుక్ : రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా అంగన్‌వాడీలను బలోపేతం చేస్తూ ముందుకు సాగుతుందని మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ అంగన్‌వాడీ.2 కేంద్రంలో పిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ ఆహారం అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ హయాంలో సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తుందన్నారు. అంగన్‌వాడీలలో తల్లీబిడ్డల ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎప్పటికప్పుడు ఎఎన్ఎమ్‌లు పర్యవేక్షించి పలు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్ అరుణమ్మ, జయమ్మ అంగన్ వాడీ ఆయాలు, లావణ్య, బాలమణి, తదితరులున్నారు.

నేలకొరిగిన ఉద్యమ శిఖరానికి నివాళి



నవ తెలంగాణ రాయపోల్

బడుగు బలహీన వర్గాల ఆత్మ బంధువు, పీడిత వర్గాల గొంతుక.. తన జీవితం మొత్తం ప్రజా చైతన్యం కోసమే త్యాగం చేసిన ఉద్యమ శిఖరం ప్రజా యుద్ధ నౌక గద్దర్ మరణం సమాజానికి తీరని లోటని రాయపోల్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు పుట్ట రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో గద్దర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ కోశాధికారి నర్సింలు, సభ్యులు గణేష్, కనక స్వామి, యాదగిరి పాల్గొన్నారు.

మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం



నవతెలంగాణ మద్దూరు

ఆజాదీకా అమృత మహోత్సవ్‌లో భాగంగా మేరి మట్టి మేరా దేశ్ కార్యక్రమం బుధవారం మద్దూరు మండల కేంద్రంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, జిల్లా పంచాయతీ శాఖ నెహ్రూ యువ కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మద్దూరు మండల కేంద్రానికి చెందిన పదవి విరమణ పొందిన ఉద్యోగులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పంచ్ ప్రన్ ప్రతిజ్ఞ చేశారు. ప్రజాప్రతినిధులు యువకులు, విద్యార్థులు 75 మొక్కలను నాటారు. సిద్దిపేట జిల్లా నెహ్రూ యువకేంద్రం కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్, సర్పంచ్ కంఠ జనార్దన్ రెడ్డి ఎంపీటీసీ బొప్ప కనకమ్మ నాగయ్య, ఎంపిఓ మహమ్మద్ కాజా మొహినిద్దీన్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మంగరాజు, పదవి విరమణ పొందిన ఉద్యోగులు మహమ్మద్ షకీల్, ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ వాలంటరీ చిలుక రమేష్ కో ఆప్షన్ నెంబర్ ఎండి జిలాని సిద్దిక్ పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్‌పై గద్దర్ విగ్రహం ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-కోహెడ

ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహాన్ని హైద్రాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని అఖిల భారత యువజన సమైక్య జిల్లా సహాయక కార్యదర్శి చింతకింది కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని సముద్రాల గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ గద్దర్ మృతి ప్రజలకు తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ఉద్యమాలు ఆటపాటలతో కీలకపాత్ర పోషించారని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

యాదవుల ఐక్యత కోసం పోరాడుదాం



నవ తెలంగాణ - దౌల్తాబాద్

మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో స్వయంభూ శంభు లింగేశ్వర దేవాలయ ఆవరణలో బుధవారం మండల యాదవ సంఘం సమీక్ష సమావేశం నిర్వహించారు. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి పాతుకుల వెంకటేష్ యాదవు పర్యవేక్షణలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్ చేతుల మీదుగా నూతన అధ్యక్షులుగా బొట్కుసత్యం యాదవ్‌ను, కార్యవర్గాన్ని నియమించారు. అనంతరం మాట్లాడుతూ జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని రంగాల్లో విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ, అభివృద్ధి సంక్షేమ రంగాల్లో వాటా దక్కించుకోవడానికి జాతిని చైతన్యం చేస్తూ ఐకమత్యంతో ముందుకు సాగేలా నూతన కార్యవర్గం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రాజబోయిన పర్శరాములు యాదవ్, కాటుక నర్సింలు యాదవ్, జిల్లా యువత అధ్యక్షులు బొల్లు రాము యాదవ్, మాజీ మండల అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్ మండలం నూతన కార్యవర్గం

అధ్యక్షులుగా బొట్కుసత్యం యాదవ్(తిరుమలాపూర్), ఉపాధ్యక్షులుగా తిరుసునాల్ల, నరేష్ యాదవ్, (కొనాయిపల్లి), ప్రధానకార్యదర్శిగా బొట్కుసత్తయ్య యాదవ్ (దీపాయంపల్లి), కార్యదర్శిగా గొల్ల రమేష్ యాదవ్ (దౌల్తాబాద్), కోశాధికారిగా మీర్గం రమేష్ యాదవ్, మల్లేశం యాదవ్, మండల యువత అధ్యక్షులుగా గొల్ల రాజశేఖర్ యాదవ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్ అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామంలో మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హరితహారంలో మొక్కల పెంపకం చేపట్టిందన్నారు. మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరాల లత మహేందర్ పంచాయతీ కార్యదర్శి శారద తదితరులు పాల్గొన్నారు.

అబద్దపు హామీలతో మరోసారి గద్దెనెక్కేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం



నవతెలంగాణ దుబ్బాక రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి గద్దెనెక్కేందుకు అబద్ధపు పునాదులపై నీచ రాజకీయాలు చేస్తూ... దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే కట్టబెట్టేందుకు యోచిస్తోందని డీసీసీ జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, అక్బర్ పేట భూంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కపల్లి బాల నర్సాగౌడ్ ఆరోపించారు. బుధవారం ఉమ్మడి దుబ్బాక (నూతన అక్బర్ పేట్ భూంపల్లి) మండల కేంద్రంలోని పోతారెడ్డిపేట గ్రామంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తున్న వేళ మరోసారి ప్రజల్ని మోసం చేసేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. బీసీ బంధు కేవలం కార్యకర్తలకే లిస్ట్ అవుట్ చేసి ఇస్తామని చెప్పడం పద్ధతి కాదన్నారు. దారిద్ర్య రేఖ దిగువన ఉన్న ప్రజలకు ఈ పథకాలు అందాలని అన్నారు. గొల్ల కుర్మలకు రాష్ట్ర ప్రభుత్వం విడుతల వారీగా ఇస్తా అన్న గొర్రెలు దిక్కులేవన్నారు. లిక్కర్ దరఖాస్తులకు 15 రోజులు గడువు ఇచ్చి గృహలక్ష్మి పథకానికి 3 రోజులు గడువు ఇవ్వడంపై ఫైర్ అయ్యారు. రానున్న రోజుల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టి ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చంద్రీ సంజీవ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇండ్ల కోసం ఇక్కట్లు



నవతెలంగాణ-అక్కన్నపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన గృహలక్ష్మి పథకం పేద ప్రజలకు ఇబ్బందికరంగా మారింది.. బుధవారం అక్కన్నపేట మండల కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్ లో కుల ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం వందలాదిమంది ప్రజలు తరలి వచ్చారు. అందరూ ఒకేసారి రావడంతో అధికారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పథకం చివరి తేదీ ఆగస్టు 10 కావడంతో ఒక్కసారిగా ప్రజలంతా ఆఫీసుల చుట్టూ గుమిగూడారు. ఎలాగైనా ప్రభుత్వం ఇచ్చే పథకాన్ని అప్లై చేసుకుని పొందాలని అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం దరఖాస్తు చేయడానికి గడువు తేదీ పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

గణపతిని సీపీఐ(ఎం) నుంచి వారం క్రితమే బహిష్కరించాం

- సీపీఐ(ఎం) నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్టు ప్రకటించడం సరికాదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గణపతిని బీఆర్ఎస్‌లో చేర్చుకునట్టు ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని.. గణపతిని సీపీఐ(ఎం) నుంచి వారం రోజుల క్రితమే బహిష్కరించామని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ అన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు గణపతిని పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరించామన్నారు. గణపతికి సీపీఐ(ఎం)కు ఎటువంటి సంబంధం లేదన్నారు.



భవిష్యత్ తరాలకు చెట్లే జీవనాడి

నవతెలంగాణ-ఝరాసంగం

భవిష్యత్ తరాలకు మనం నాటే చెట్లే ప్రాణవాయువును అందించే జీవనాడులు అవుతాయని సర్పంచ్ ఓం ప్రకాష్ పాటిల్ అన్నారు. మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో బుధవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధనరాజ్, వివో ఏ ఫరీనా, గ్రామస్తులు నారాయణ, ఖయ్యూం పాల్గొన్నారు.



దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

నవతెలంగాణ-వట్‌పల్లి

దళితుల అభివృద్ధికి దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం.. దళితులందరికీ ఆ సాయాన్ని అందజేయాలని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ వద్ద బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రమేష్ జోషి, పార్టీ వట్‌పల్లి గ్రామాధ్యక్షుడు దిగంబర్‌రావు, మాజీ ఎంపీటీసీ దేవనూరు విట్టల్, కళ్యాణ్, గోపాల్ రెడ్డి, అశోక్ గౌడ్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదంలో గాయపడిన ఓటాబందీ ఇసాదారుడు మృతి

నవతెలంగాణ-వట్‌పల్లి

తమ సమస్యలను విన్నవించడానికి సుమారు 50 మంది ఓటాబందీ ఇసాదారులు రెండ్రోజుల క్రితం సంగారెడ్డి కలెక్టరేట్‌కు తరలివెళ్తుండగా.. టీవీఎస్ లూనాపై వెళ్తున్న మండలంలోని నిర్జప్ల గ్రామానికి చెందిన నైకోటి సంగయ్యను ఓ ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టిన విషయం విధితమే. అయితే సంగారెడ్డిలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున అతడు.. పరిస్థితి విషమించి బుధవారం తెల్లవారుజామున మృతి చెందాడు. సంగయ్య మృతితో గ్రామంలో విషాద ఛాయ లు అలుముకున్నాయి. స్వగ్రామమైన నిర్జప్లలో అంత్యక్రియలను పూర్తి చేశారు.

గొర్రెల కాపరి కుటుంబం నుంచి ఎస్సైగా..

- సత్తాచాటిన పేదింటి కుర్రాడు

నవతెలంగాణ-వట్‌పల్లి



గొర్రెల కాపరీ కుటుంబం నుంచి ఎస్సైగా ఎంపికై మండల యువకుడు సత్తా చాటాడు. పేద కుటుంబంలో పుట్టిన ప్పటకీ.. లక్ష్యాన్ని నిర్దేశించుకుని, కష్టపడి చదివి అనుకున్నది సాధించాడు. నేడు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాడు.

వట్‌పల్లి మండలంలోని గొర్రెకల్ గ్రామానికి చెందిన కల్లపల్లి మాంతమ్మ, బీరయ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. బీరయ్య గొర్రెల కాపరిగా పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అతని కుమారుడు విట్టల్ ఇటీవలే ప్రకటించిన ఎస్సై ఫలితాల్లో చోటు సాధించి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచాడు. విట్టల్ మొదటి నుంచి చదువులో పట్టుదలతో ముందుకు సాగి ఉపాధ్యాయుల మన్ననలను పొందాడు. 2011లో దేవునూర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి, జోగిపేటలో ఇంటర్మీడియట్, పటాన్‌చెరులో డిగ్రీ విద్యను పూర్తి చేశాడు. డిగ్రీ అనంతరం 2018 నుంచి ఎలాగైన ఎస్సై ఉద్యోగాన్ని సాధించాలని లక్ష్యం పెట్టుకున్నాడు. పలు కోచింగ్ సెంటర్లలో శిక్షణ కూడా తీసుకున్నాడు. 2020లో ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలు రాసినా.. సెలెక్ట్ అవ్వలేదు. దీంతో మరోమారు కోచింగ్ తీసుకుని.. ఎలాగైనా ఎస్సై ఉద్యోగం సాధించాలని లక్ష్యం పెట్టుకున్నాడు. అందుకు తగినట్టుగా ప్రణాళిక రూపొందించుకుని కష్టపడ్డాడు. ఈయేడు జరిగిన ఎస్సై పరీక్ష లో బాగా రాసి.. జాబ్ సాధించాడు. దీంతో మండలవాసులు, గ్రామస్తులు, మిత్రులు బంధువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండల యువకుడికి ఎస్సై పోస్టు దక్కడం తో.. ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు దక్కినట్లుగా భావించి బుధవారం గొర్రెకల్ అంబేద్కర్ దళిత సంఘాల విట్టల్‌కు అంబేద్కర్ విగ్రహం వద్ద శాలువులతో సత్కరించారు.

ఘనంగా యువనేత రాజన్న జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలానికి చెందిన బీఆర్ఎస్ యువనేత తెనుగు రాజయ్య పుట్టినరోజు వేడుకలను రాజన్న యువసేన ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన రహదారి నుంచి అభిమానులు, శ్రేయోభిలాషులు మధ్య భారీ కాన్వాయ్ నిర్వహించిన అనంతరం డా.బీఆర్ అంబేదకర్ విగ్రహానికి మండల గ్రామ నాయకులతో కలిసి పూలవాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం రాజన్న యువసేన, హెూప్ న్యూరో అండ్ కార్డియాలజీ ఆధ్వర్య ంలో అల్మాయిపేట గ్రామం లోని హనుమాన్ టెంపుల్ సమీపంలో ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన యువకులు, రాజన్న మిత్ర బృందం ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 50 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఆపత్కాల సమయ ంలో ప్రాణాలను కాపాడే రక్తదానం నిర్వహిం చడం అభినం దనీయమని, తన ఉన్నతిగా ఎదగడా నికి సహకరించిన గ్రామానికి సేవ చేయాలన్న సంకల్పంతోని వైద్య శిబిరం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహ కులు రాజన్న యవసేన సభ్యులు తెలిపారు. జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన యువసేన కార్యవర్గానికి, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆందోల్ మండల ఎంపీపీ బాలయ్య, మండల గ్రామ నాయకులతో కలిసి గ్రామానికి సంబంధించిన స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగ్స్, యూనిఫామ్స్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలమణి రవి శంకర్, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బీరప్ప, నాయకులురమేష్, శంకర్‌గౌడ్, సతీష్ గౌడ్, బాబా యువసేన సభ్యులు హెూప్ న్యూరో వైద్య బృం దం, జిల్లా వైద్య ఆసుపత్రి రక్త సేకరణ బృందం పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకం నిరంతర ప్రక్రియ

నవతెలంగాణ-జోగిపేట

ఇండ్లులేని నిరుపేదలకు ఖాళీ స్థలం ఉండి సొంత ఇల్లు కట్టు కోవడానికి రూ. 3లక్షలు ఆర్థిక సాయం అందించే గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఇది నిరంతర ప్రక్రియ అని జోగిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ డి బి. నాగభూషణం అన్నారు. బుధవారం జోగిపేటలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. గృహలక్ష్మి నిరంతర ప్రక్రియ అని.. ప్రతీ నియోజకవర్గానికి ప్రస్తుతం మొదటి దశలో 3 వేల ఇండ్లను పూర్తి చేస్తారన్నారు. రెండో దశలో కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. ఇండ్లు లేని పేదలు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. దశల వారీగా అర్హులైన పేదల ఇంటి నిర్మాణం కోసం గృహలక్ష్మి



అమలు చేస్తారన్నారు. ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలు నమ్మొద్దని, పేదలు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

వెంచర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

భవన నిర్మాణాలు చేపట్టడానికి వెంచర్లు తప్పనిసరిగా అనుమతి తీసుకుని, నిబంధనలు పాటించాలని సంగారెడ్డి జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి అంబిక అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు సమావేశం నిర్వహించారు. అనుమతి లేకుండా వెంచర్లు వేసిన సహించేది లేదని ప్లానింగ్ అధికారి అంబిక అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వెంకట్ రెడ్డి, ఎంపిఓ సురేష్, పంచాయతీ కార్యదర్శులతో ఉన్నారు.



'గృహలక్ష్మి'పై ప్రతిపక్షాల అసత్య ప్రచారం

నవతెలంగాణ-మునిపల్లి



గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసే విషయంలో ప్రతిపక్షాలు కొంతమంది నాయకులు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను ఆందోళన గురి చేస్తున్నారని బీఆర్ఎస్ మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్ ఆరోపించారు. ఖాళీ ఇండ్ల స్థలాలు మరియు దరఖాస్తు చేసే తేదీల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. గృహలక్ష్మి పథకం అనేది నిరంతర ప్రక్రియ అని.. పేదవాడి గృహ కళను నెరవేర్చడ మే బీఆర్ఎస్ ప్రభుత్వం ధ్యేయమన్నారు. మొదటి దశలో నియోజకవర్గానికి 3 వేల ఇండ్లు పూర్తైనా..రెండో దశలో గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. కాబట్టి ఇండ్లు లేని వారు ఎలాంటి ఆందోళన చెందొద్దన్నారు.



నూతన ఎంపీడీఓకి సన్మానం

నవతెలంగాణ-కొండాపూర్

మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో మధులతను బీఆర్ఎస్ నాయకులు ప్రేమానందం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జి.సతీష్, ఎండి అజ్గర్, మహమ్మద్ ఫహీం, భాను, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

గీతమ్‌లో కొనసాగుతున్న సైన్స్ అడ్మిషన్లు

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ సైన్స్ 2023-24 విద్యా సంవత్సరానికి గాను బీ. ఆప్తోమెట్రీ, బీఎస్సీ, ఎమ్మెస్సీ కోర్సులలో ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతున్నట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఎల్.వీ.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ సౌజన్యంతో నిర్వహిస్తున్న బీ.ఆప్తో మెట్రీ కోర్సు, బీటీసీఎస్ సహకారంతో నిర్వహిస్తున్న బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ అండ్ కాగ్నిటివ్ సిస్టమ్స్‌తో పాటు బీఎస్సీ కెమిస్ట్రీ, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, స్టాటస్టిక్స్‌బీ ఎమ్మెస్సీ కెమిస్ట్రీ (అనెలిటికల్/ఆర్గానిక్), ఫార్మాస్యూ టికల్ కెమిస్ట్రీ, డేటా సైన్స్ కోర్సులలో ప్రవేశానికి దర ఖాసులు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. అర్హత పరీక్షను 50 శాతం మార్కుల సగటుతో ఉత్తీర్ణు లైన అభ్యర్థులకు గీతం ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తామ న్నారు. ఇతర వివరాల కోసం 08455-221 395 / 342ల ను సంప్రదించాలని లేదా hydgss.gitam.eduను సందర్శించాలని సూచించారు.

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును పెంచాలి

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలకు ప్రభుత్వ పథకాల సమాచారం తెలుసు కోవడంలోనే ఆలస్యం జరుగుతుందని.. అలాంటిది గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు కోసం కేవలం మూడు రోజుల సమయం మాత్రమే కేటాయించడం సరికాదని పలువురు ప్రజాప్రతినిధులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న తర్వాత సుమారు 20 రోజుల అనంతరం వాటిని రెవెన్యూ అధికారులు జారీ చేస్తున్నారన్నారు. ఈ సమస్యను పరిగణంలోకి తీసుకొని గృహలక్ష్మి దరఖాస్తు గడువును 30 వరకు పొడిగించాలని కోరారు.



విధులకు హాజరవుతాం

నవతెలంగాణ-గజ్వేల్

తాము తిరిగి విధుల్లో చేరనున్నట్టు గ్రామ పంచాయతీ కార్మికులు సీఐటీయూ సిద్దిపేట జిల్లా నాయకుడు వెంకట్ చారి ఆధ్వర్యంలో గజ్వేల్ మండలం ఎంపీడీవోకి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 34 రోజులుగా సమ్మె చేపట్టగా.. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రవల్లి దయాకర్‌రావు ఉద్యోగ కార్మిక సమస్యపై చర్చలు సందర్భంగా సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు హామీ ఇచ్చిరన్నారు. దీంతో తాము చేస్తున్న సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్టు రాష్ట్ర జేఏసీ నిర్ణయం తీసుకుందని.. కావున నేటి నుంచి తిరిగి విధుల్లోకి హాజరవుతామన్నారు.



రైతు సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

నవతెలంగాణ-మర్కుక్

రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని శివారు వెంకటాపూర్ సర్పంచ్ పుట్ట మంజుల నర్సింలు అన్నారు. ఇటీవల శివారు వెంకటాపూర్ గ్రామానికి చెందిన పుట్ట ప్రకాష్ (38) గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడికి రైతుబీమా చెక్కు మంజూరు కావడానికి, మృతుడి భార్య నామిని నుంచి వివరాలను ఏఈవో అశ్విని‌తో కలిసి బుధవారం సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుబీమా చెక్కును కావాలసిన డాక్యుమెంట్లను తీసుకున్నామని, ఎల్ఐసీ నుండి రైతుభీమా చెక్కు రాగానే అందజేస్తామన్నారు.



ఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి రూ.51వేల సాయం

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని క్యాసారం 2వ వార్డు లో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి రూ.51 వేల ఆర్థిక సహాయాన్ని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజి రెడ్డి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శీలసారం ప్రవీణ్, పీఏసీఎస్ డైరెక్టర్ కప్పసోచయ్య, వార్డు, పార్టీ అధ్యక్షులు పొట్టి రవికుమార్, సీనియర్ నాయకులు మహిపాల్‌రెడ్డి, కోటే స్వామి, రాము, ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.



'గృహలక్ష్మి'కి దరఖాస్తుల వెల్లువ..

నవతెలంగాణ-బెజ్జంకి

స్వంత స్థలాలుండి అర్హులైన వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన రూ.3 లక్షల గృహలక్ష్మి పథకానికి గురువారం చివరి రోజుగా ప్రభుత్వం నిర్ణయించడంతో బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయానికి దరఖాస్తుదారులు భారీగా తరలివచ్చారు. దరఖాస్తుదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యాలయ సిబ్బంది సుమారు 340 దరఖాస్తులను పరిశీలించి స్వీకరించినట్టు ఎంపీడీఓ దమ్మని రాము తెలిపారు. దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం ఈ దఫా నేడు(గురువారం) చివరి గడువు రోజుగా ప్రకటించినా.. నిరంతర ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియగా అవకాశముందని.. ప్రజలు అయోమయానికి గురికావద్దని ఎంపీడీఓ రాము తెలిపారు.

సర్వాయి పాపన్న తెలంగాణ వీరత్వానికి ప్రతీక

నవతెలంగాణ-మిరుదొడ్డి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి ప్రతీక అని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. బహుజనుల కోసం పోరాడిన వీరుడని కొనియాడారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజనుల వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. బహుజనుల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. నేటి యువత సర్దార్ సర్వాయి పాపన్న అడుగుజాడల్లో నడవాలని సూచించారు. భూంపల్లి గ్రామంలో బహుజనులంతా కలిసి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం హర్షనీయమన్నారు. ఇలాంటి వీరుల విగ్రహాలను ప్రతి గ్రామంలో ప్రతిష్టించుకొని ఆయన చూపిన మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్, జైహింద్ గౌడ్, సర్పంచ్ బక్కి భాగ్యలక్ష్మి వెంకటయ్య, ఎంపీటీసీ, గౌడ సంఘం నాయకులు యాదగిరి గౌడ్, సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ కవిత శ్రీనివాస్ గౌడ్, బాలేష్ గౌడ్, వంశీకృష్ణ గౌడ్, వివిధ గ్రామాల నాయకులు పలువురు పాల్గొన్నారు.



కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం



నవతెలంగాణ-తొగుట

బీఆర్ఎస్ కార్యకర్తలెవరూ అధైర్యపడొద్దని.. అందరికీ అండగా ఉంటానని బీఆర్ఎస్ దుబ్బాక సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. మండలంలోని పెద్దమాసాన్‌పల్లి గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తూ ఇటీవలే మృతి చెందిన కాషా యాదగిరి, అలాగే ఆత్మహత్య చేసుకున్న నాచారపల్లి రవి, అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందిన దుద్దెడ రాములు కుమారుడు సాయి చరణ్ కుటుంబాలను బుధవారం పరామర్శించారు. ఆయా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు. అనం తరం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న చాట్లపల్లి యాద గౌడ్, తుక్కాపూర్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సత్తవ్వను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని.. అందరికీ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదన్నారు. నియోజకవర్గం ఉప ఎన్నికల్లో గెలుపొందిన రఘునందన్‌రావు కేంద్రం నుంచి ఒక్క పైసా తీసుకురాలేదని ఆరోపించారు. రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ ప్రజలకు మెరుగైన విద్య, వైద్య సేవలు సీఎం కేసీఆర్ అందిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేయడం సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద మసాన్ పల్లి ఉప సర్పంచ్ రాజిరెడ్డి, రాయపోల్ మాజీ సర్పంచ్ స్వామి, నాయకులు స్వామి, మధుసూదన్ రెడ్డి, దుర్గారెడ్డి, ఎల్లారెడ్డి, భూపాల్ రెడ్డి, యూత్ నాయకులు రాము, రాజు, శేఖర్, మహేందర్, ప్రవీణ్ తదితరులున్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువును పొడిగించాలి

- దళితబంధును గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును నెల రోజులపాటు పొడిగించాలని.. అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, దళితబంధు పథకాన్ని గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గృహలక్ష్మీ పథకానికి కేవలం మూడ్రోజులు మాత్రమే దరఖాస్తు గడువును పెట్టడం వల్ల ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. అనేక గ్రామాల్లో ప్రజలందరికీ సమగ్రంగా సమాచారం లేదని.. దీంతో అనేకమంది దర ఖాస్తు చేయలేకపోతున్నారు. గత పదేండ్లుగా రేషన్ కార్డు ఇవ్వని ఫలితంగా కనీసం దరఖాస్తు చేసుకోవడానికి కూడా అవకాశం లేదని విమర్శించారు. గతంలో ఎంపిక చేసిన డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు కూడా అనర్హులకు కేటాయించడం జరిగిందన్నారు. అనేకమంది లబ్ధిదారుల పేర్లు రాలేద న్నారు. ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. గృహలక్ష్మి పథకానికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. దళిత బంధును ప్రజలందరికీ తెలిసేలా గ్రామసభల ద్వారా మాత్రమే ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

వైన్స్‌కు మూడు నెలలు.. గృహలక్ష్మికి మూడ్రోజులేనా?

నవతెలంగాణ-గజ్వేల్

వైన్ షాపులకు మూడు నెలల గడువు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం.. గృహలక్ష్మికి మూడ్రోజుల గడువు ఇవ్వడం ఏమిటని బీజేపీ పట్టణ, మండలాధ్యక్షులు ఉప్పల మధుసూదన్ వంజాల అశోక్‌గౌడ్‌లు ప్రశ్నించారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ లక్ష్మీ పథకానికి మూడ్రోజుల సమయం ఇచ్చి.. వైన్ షాపులకు మూడు నెలల ముందే నోటిఫికేషన్ ఇవ్వడంతోపాటు 15రోజులు గడువు ఇవ్వడం చూస్తుంటే.. తెలంగాణ ప్రజల మీద రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎంత ప్రేమ వుందో అర్థం అవుతున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 ఏళ్ల నుంచి.. ఏ ఒకరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. అలాంటిది ఇప్పుడు గృహలక్ష్మీ పథకానికి రేషన్ కార్డు తప్పనిసారి అని అనడం సిగ్గు చేటన్నారు. అలాగే కులం, ఆదాయం సర్టిఫికేట్లు అనడం కూడా హాస్యాస్పదం అన్నారు. ఈ సర్టిఫికేట్లు రావడానికే వారం రోజుల సమయం పడుతుందని.. అలాంటిది దరఖాస్తుకు కేవలం మూడ్రోజులు మాత్రమే కేటాయిం చడం ప్రజలని మోసం చేయడమే అని విమర్శించారు. ఈ రాబోయే ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధానకార్యదర్శి పెద్యాల శ్రీనివాస్, పట్టణ మండల ఉపాధ్యక్షులు మైస విజయ్, రామగిరి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





'నా మట్టి-నా దేశం'లో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

నవతెలంగాణ-గజ్వేల్

స్వాతంత్ర్య అమృత్ మహోత్సవాల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'నా మట్టి-నా దేశం' నేల తల్లికి నమస్కారం – వీరులకు వందనం కార్యక్రమాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములవ్వాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పూదరి నందన్ గౌడ్ కోరారు. బుధవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. గ్రామస్థాయి నుండి మట్టి, నీటిని సేకరించాలని, భిన్న జాతులకు చెందిన 75 మొక్కలను అమృత వాటిక పేరుతో నాటాలని స్పష్టం చేశారు. దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన సైనికులు, సిఆర్పిఎఫ్, బిఎస్ఎఫ్ సిబ్బంది సేవలు స్మరించుకుంటూ కార్యక్రమం చేపట్టాలన్నారు. చెరువుగట్లపై మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని చెప్పారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాలను సన్మానించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సందేశాలను వినిపించడం తోపాటు ముఖ్య ప్రదేశాల వద్ద మట్టి దీపాన్ని కానీ, మట్టిని కానీ చేతిలో ఉంచుకొని పంచప్రాణ ప్రతిజ్ఞ చేయాలన్నారు. గ్రామస్థాయిలో మట్టిని కలశంలో సేకరించి మండల కేంద్రాలకు చేర్చాలని, అనంతరం వాటిని ఢిల్లీకి పంపించనున్నట్టు వివరించారు.



డా.హేమరాజ్ సింగ్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-దుబ్బాక

అరుదైన ఆపరేషన్లతో ప్రపంచం నలుదిశలా దుబ్బాక ఖ్యాతిని పెంచుతున్న ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.హేమరాజ్ సింగ్ సేవలు అభినందనీయమని 'మనకోసం కేఆర్ఆర్ ఫౌండేషన్' వ్యవస్థాపక అధ్యక్షుడు కొమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి అన్నారు. దుబ్బాకతో పాటు చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలకు అరుదైన ఆపరేషన్లను చేస్తూ ఎంతోమందికి ప్రాణదాతగా నిలిచారని కొనియాడారు. బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో డా.హేమరాజ్ సింగ్ ను కొమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.రఘోత్తంపల్లి సర్పంచ్ రెడ్డి.దేవిరెడ్డి.మూర్తి కరుణాకర్ రెడ్డి, ఆరోగ్యశ్రీ విభాగం శ్రీహరి, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 18వ వార్డుకు చెందిన ముంగిశెట్టి లింగంకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.10 వేల చెక్కును మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి., పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య ఖర్చుల్లో కొండంత అండగా ఉంటుందన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోనె మధు ఉన్నారు.

ముదిరాజ్ అభివృద్ధికి పాటు పడుతున్న సీఎం

రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్



రాష్ట్రంలో ముదిరాజుల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పాటు పడుతున్నట్టు రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి పేర్కొన్నారు. రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉప అధ్యక్షునిగా ఎన్నికైన కొట్టాల యాదగిరిని గజ్వేల్‌లోని ఆయన నివాసంలో ముదిరాజ్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ అంతా ఐక్యమత్యంతో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నాయకులూ భాషాబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్, రంగాయిపల్లి సర్పంచ్ నాగభూషణం ముదిరాజ్, మహాసభ మనోహరాబాద్ మండల్ అధ్యక్షులు దాసరి నరేష్ ముదిరాజ్, రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

వర్షాలు సమృద్ధిగా కురువలంటే మొక్కలు నాటాలి



పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి

నవతెలంగాణ-తొగుట

వర్షాలు సమృద్ధిగా కురువాలంటే ప్రతి ఒక్కరు విధి గా మొక్కలు నాటాలని పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని గుడికందుల గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో హరితహారం కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా గ్రామంలో సర్పంచ్ గంగని గళ్ళ మల్ల య్య ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి 75 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురువలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లయ్య, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రజని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలం లోని అన్ని గ్రాలల్లో సర్పంచ్ లు, ఎంపీటీసీ, ఉప సర్పంచ్ లు, పంచాయ తీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు మొక్కలు నాటారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

నవతెలంగాణ జగదేవపూర్

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి చెందిన సంఘటన జగదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగదేవపూర్ గ్రామానికి చెందిన 6 వార్డ్ సభ్యులు మిట్టపల్లి వెంకటేష్ కుమారుడు అఖిల్ (15) అలిరాజపేట గ్రామంలోని సెయింట్ విన్సెంట్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. కాగా రోజు మాదిరిగానే ద్విచక్రవాహనంపై పాఠశాలకు వెళ్లే క్రమంలో లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. అది గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వెంటనే అక్కడికి చేరుకొని బోరున విలపించారు. చిన్న వయసులో విద్యార్థి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి. అది చూసిన స్థానికులు కంటతడి పెట్టుకున్నారు. కుటుంబ సభ్యులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ చంద్రమోహన్ తెలిపారు.

దేశాభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన కాంగ్రెస్

నవ తెలంగాణ-సిద్దిపేట

దేశ, రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి అన్నారు. సిద్దిపేటలో గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పార్టీ చేసిన సేవలను గుర్తు చేస్తూ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎన్నో సేవలు చేసిందని, గాంధీ కుటుంబం అందరూ ప్రాణాలు కూడా అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దరిపల్లి చంద్రం, గంప మహేందర్, నాయని యాదగిరి, ఆత్తు ఇమామ్, ముద్దం లక్ష్మి, తప్పెట శంకర్, దాస అంజయ్య, గ్యదారి మదు, గయాజుద్దీన్, అజ్జు యాదవ్, రాదం కిరణ్, సాయి, అనిల్, రఘుపతి, నరసవ్వ రజిని తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యేల పరామర్శ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల పరిధిలోని దాచారం, వీరాపూర్, గూడెం గ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు ఉన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల గడువు పొడిగించాలి

సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

గృహలక్ష్మి దరఖాస్తు గడువు తేదీని పొడగించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు. బుధవారం కొమురవెల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని ధర్నా నిర్వహించి కార్యాలయ సూపరింటెంట్ వకుళాభరణం రాంప్రసాద్ కు వినతి పత్రం అందించారు. అనంతరం సత్తిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పేరుతో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు ఇవ్వడానికి లబ్దిదారుల ఎంపికను గ్రామాలలో సంబంధిత అధికారులతో గ్రామ సభలు నిర్వహించి గుర్తించాలని సూచించారు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఇచ్చిన గడువు తేదీని మరో పదిరోజుల పాటు పొడిగించాలన్నారు. లబ్దిదారుల ఎంపిక గ్రామ సభల ద్వారా కాకుండా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, జిల్లా మంత్రులకు అప్పగిస్తే అనేక అవినీతి, అవకతవకలు చోటు చేసుకునే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకం లబ్దిదారుల లిస్టును బహిరంగంగా గ్రామపంచాయతీల వద్ద ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా కిరాయి ఇండ్లలో, పూరి గుడిసెల్లో నివసిస్తున్న పేదలకు, వితంతువులకు, ఒకే ఇంటిలో రెండు, మూడు కుటుంబాలుగా పరదాలు కట్టుకొని నివాసం ఉంటున్న వారికి మొదటి ప్రియారిటీ ఇచ్చి గృహలక్ష్మి పథకం లబ్దిదారులను ఎంపిక చేయాలని లేని పక్షంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో అర్హులను ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు మేకల కృపాకర్ వు ల్లంపల్లి సాయిలు, నాయకులు సార్ల యాదయ్య, చెరుకు వెంకటరెడ్డి, చింతల శ్రీనివాస్ ,ఆరుట్ల దయానంద్, సున్నం యాదగిరి, బొందెమ నరసింహులు, ప్రసన్న వేణి తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ శక్తిని ఆదా చేయాలి

నవ తెలంగాణ మిరు దొడ్డి

విద్యుత్ శక్తిని ఆదా చేయడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీపీ సాయిలు సూచించారు. దేశాన్ని అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమని అన్నారు. మిరుదొడ్డి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా నేషనల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఎల్ఈడి బల్బుల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సాధారణ బల్బుతో పోలిస్తే ఎల్ఈడి బల్బ్ వాడడం ద్వారా 88 శాతం విద్యుత్ ఆదా అవుతుందని తెలిపారు. ఎల్ఈడి బల్బులను ఇండ్లలో ఉపయోగించడం ద్వారా బిల్లు తక్కువ రావడంతో పాటు, కాంతి ఎక్కువగా వస్తుందన్నారు. విద్యార్థుల ద్వారా ఎల్ఈడి బల్బులపై ప్రచారం చేయడం ద్వారా సత్ఫలితాలు వస్తాయని ఉద్దేశంతో విద్యార్థులకు నేషనల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచితంగా ఎల్ఈడి బల్బులను అందజేశారు. ప్రతి విద్యార్థి ఎల్ఈడి బల్బులపై తల్లిదండ్రులతో పాటు కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఇండ్లలో విద్యుత్ ఆదా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రభుదాస్, హెచ్ఎం రాజిరెడ్డి, ఎంపీటీసీ నర్సింలు, జడ్పిటిసి లక్ష్మి లింగం, మల్లయ్య, సర్పంచ్ రాములు, పలువురు పాల్గొన్నారు.



ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చేర్యాల

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ గుజ్జ సంపత్ రెడ్డి సహకారంతో యువతకు అందించే ఉచిత డ్రైవింగ్ లైసెన్సును సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ యూత్ చేర్యాల, మద్దూరు, దూలిమిట్ట, కొమురవెల్లి మండలాల ఇంచార్జి శివగారి అంజయ్య కోరారు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం బుధవారం 200 మంది యువతీ, యువకులతో దరఖాస్తులు చేయించినట్లు తెలిపారు. అనంతరం అంజయ్య మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేక అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎమ్మెల్యే పెద్దమనస్సుతో ఉచితంగా లైసెన్సులు అందజేస్తున్నారని నియోజకవర్గంలోని 18 సంవత్సరాలు నిండిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ సూటు పల్లి బుచ్చిరెడ్డి, మద్దూరు మండల యూత్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కొమురవెల్లి గ్రామ యూత్ అధ్యక్షుడు స్వామి, కరాటే మాస్టర్ కరీం, శీర్ల కమలాకర్, ప్రవీణ్, గుడ్ల కృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- దుబ్బాక

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవ తో అందిస్తున్న ఉచిత లైసెన్సుల ప్రక్రియలో భాగంగా దరఖాస్తుదారులకు ప్రతిరోజు లెర్నింగ్ లైసెన్సులను అందజేయడం జరుగుతుందని దుబ్బాక జడ్పిటిసి కడ్తాల రవీందర్ రెడ్డి అన్నారు. సిద్ది పేటలోని ఆర్టిఏ కార్యాలయం లో బుధవారం దుబ్బాక మున్సిపల్, మండలంలోని అచ్చుమాయిపల్లి, పెద్ద గుండవెల్లి, రామేశ్వరం పల్లి, పోతా రెడ్డి పేట, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన 273 మందికి లర్నింగ్ లైసెన్స్ లను జెడ్పిటిసి రవీందర్ రెడ్డి చేతుల మీద అందజేశారు. డ్రైవింగ్ లైసెన్సుల ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందని, అర్హత సాధించిన వారందరికీ ఒరిజినల్ లైసెన్సులు అందజేయడం జరుగుతుందన్నారు. అచ్చుమా యిపల్లి ఉప సర్పంచ్ పర్స దేవరాజ్ ముదిరాజ్, కేసీఆర్ యువసేన ఇన్చార్జీలు సంఘం ప్రభాకర్, చల్ల దిలీప్ రెడ్డి, అంబటి జగన్ గౌడ్, పరమేశ్వర్ రెడ్డి, మార్మంటి నవీన్, చందు రెడ్డి, ఎర్రోళ్ల రాజు, అజయ్, పలువురున్నారు.



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మద్దూరు : మద్దూరు రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా డీలర్ల సంఘం అధ్యక్షుడు ఎండి కరీం ముద్దీన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కు రేషన్ డీలర్ల బాధలు తెలిసి క్వింటాలుకు రూ. 70ల కమిషన్‌ను రూ.140లకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రాంతాలలో ఉన్న డీలర్లకు ఎంతో ఈ కమిషన్ ఉపయోగపడుతుందన్నారు. మంత్రులు గంగుల కమలాకర్, హరీష్ రావు, జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా మద్దూరు తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరెడ్డిని డీలర్ల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం సెక్రెటరీ దాసరి వేణు, డీలర్లు నీలా బాలకృష్ణ, భూపతిరెడ్డి, ఎండి హిల్లోర్, బాలమణి, మంజుల, రాజేశ్వరి, కనకలక్ష్మి, అర్చన, అంజమ్మ పాల్గొన్నారు

12న డీఎస్పీ జిల్లా ఆవిర్భావ సభ

నవతెలంగాణ-బెజ్జంకి

జిల్లా కేంద్రంలోని భూదేవి గార్డెన్‌లో ఈ నెల 12న నిర్వహిస్తున్న డీఎస్పీ ప్రథమ ఆవిర్భావ సభకు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ప్రజలు,మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని డీఎస్పీ మండలాధ్యక్షుడు లింగాల సురేశ్ బుధవారం కోరారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

నవతెలంగాణ-అక్కన్నపేట : అక్కన్నపేట మండలం చౌటపల్లి గ్రామంలో మండల స్థాయి హరితహార కార్యక్రమాన్ని బుధవారం మండల ఎంపీపీ మలోతు లక్ష్మీ భీలా నాయక్, జెడ్పీటీసీ భూక్యా మంగ, సర్పంచ్ గద్దల రమేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ పచ్చని చెట్టు ప్రగతికి మెట్టని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాదరి సుగుణ, ఎంపీవో కవి కుమార్, ఏపీవో ప్రభాకర్, కార్యదర్శి, టిఏ, ఫీల్డ్ అసిస్టెంట్, కారోబార్, గ్రామ పంచాయతీ సిబ్బంది, లేబర్ పాల్గొన్నారు.

దేవాలయాలకు అభివృద్ధి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-మర్కుక్ : మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి రూ.51 వేల నగదును మెదక్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు బట్టు అంజి రెడ్డి నిర్వాహకులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత దేవాలయాలకు అభివృద్ధి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ బాలరాజు, ఎర్రవల్లి వార్డు సభ్యులు శేఖర్, నాయకులు కృష్ణ, మల్లేశం , సాయి, బాల చారి, తదితరులున్నారు.

వరి నారు మడి నుండే రైతులు పురుగును నివారించుకోవాలి

నవతెలంగాణ-చేర్యాల : రైతులు వరి నారు మడి నుండే పురుగును నివారించు కోవాలని చేర్యాల ఏ డి ఏ రాధిక అన్నారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని కూస కిష్టయ్య వరి పొలాన్ని చేర్యాల ఏడీ ఏ టీ. రాధిక బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వరిలో వచ్చే కాండం తొలుచు పురుగు నివారణపై రైతులకు అవగాహ న కల్పించారు. కాండం తొలుచు పురుగును నివారించి అత్యధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఎంపిటిసి సుంకరి శ్రీధర్ గౌడ్, మండల వ్యవసాయది కారి ఎండి అఫ్రోజ్, ఏ ఈ ఓ పూజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

నవతెలంగాణ-తొగుట : మండలంలోని అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. బుధవారం దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని వెంక ట్రావు పేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశామన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మిద్దె సంతోష్, ఉపాధ్యక్షులు బాల కృష్ణ, బాలయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా జంగపల్లి స్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా బదన కంటి నరేష్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు గా మహమ్మద్ షఫీ, కిసా న్ సేల్ అధ్యక్షుడు గా శివలింగం, సోషల్ మీడియా కన్వీనర్ గా బెజ్జ మైన ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా బెజ్జ మైన కృష్ణ, బూత్ అధ్యక్షులు బెజ్జ మైన రాములు, బొగ్గుల నరేందర్‌లను ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశామని తెలి పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని దృష్టిలో పెట్టుకొని గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్, ప్రధాన కార్య దర్శి ఉప్పలయ్య, ఎస్సీ సెల్ అధ్య క్షుడు కృష్ణ, ఉపా ధ్యక్షుడు నర్సింలు పాల్గొన్నారు.